

డిజిటల్ న్యూస్ పేపర్

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

శనివారం 01, ఫిబ్రవరి 2025








## తెలుగునాట డిజిటల్ విప్లవం

# మహానాడుకు ఏడాది

అమరావతి ఆర్తనాదాలు చేస్తున్న రోజులవి.. రాష్ట్ర రాజధాని కోసం రైతన్న రోడ్డెక్కిన రోజులు.. ఉద్యోగులు ఒకటోతారీఖు జీతం కోసం ఉద్యమిసున్న రోజులు.. నిరుద్యోగులు ఉపాధి కావాలంటూ నినదించిన రోజులు.. గుంతలరోడ్లు జనం ప్రాణాలను కబళించిన రోజులు.. డీజీపీ స్థాయి అధికారి సైతం వేధింపులకు గురైన రోజులు.. ఎంపీ గుండెలపైనే కూర్చుని మృత్యు గీతం ఆలపించినా పట్టించుకునే దిక్కులేని రోజులవి.. స్వేచ్ఛా పావురం రక్తసిక్తమవుతున్న రోజులు... ప్రజాస్వామ్యవాదుల పెదాల నుంచి పదాలు రాలేని రోజులు.. హక్కులు హరించుకుపోయి నియంతల పాదాల కింద నలిగి నుజ్జయిన రోజులు.. స్వేచ్ఛకు సంకెళ్లువేసి.. నగ్నంగా బజారున నిలబెట్టి, రాణాల ముందు నిలబెట్టిన రోజులవి.. జననేత చంద్రబాబు నాయుడును చెరబట్టి వికృత వికటాట్టహాసం చేసిన నియంతలు ఏలిన రోజులవి.. నాలుగో స్తంభమయిన మీడియా సైతం'తాడేపల్లి పాదాల' కింద తల్లడిల్లిన సందర్భం.. అలాంటి క్లిష్ట సమయంలో.. అలాంటి నియంత రాజ్యమేలిన సమయంలో.. ప్రశ్నించిన గొంతులను పది అడుగులు పాతరేసిన సమయంలో.. జనం కోసం.. నిజాలను నిర్భయంగా ఎత్తిచూపే టార్చ్‌బేరర్ ఒకటి అమరావతి దిక్కున ఉద్భవించింది.. జనంచేత.. జనంకోసం.. జనంవలన.. కళ్లు తెరిచిన మహానాడుకు నేడు ఏడాది! యువ పారిశ్రామికవేత్త బోడేపూడి వెంకట సుబ్బారావు మార్గదర్శిగా.. సీనియర్ జర్నలిస్ట్ మార్తి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో.. తెలుగు ప్రజలను తెల్లారకముందే పలకరించేందుకు, ఈ-పేపర్ రూపంలో మీముందుకు వచ్చిన

**'మాహానాడు'కు సరిగ్గా ఏడాది !**

**అప్రతిహత అక్షర సమరానికి ఏడాది నిండిన రోజు !!**




**ఈ పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్ !**

**మార్చి 1న ప్రారంభమైన మన మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న**

**మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం**





**మార్తి సుబ్రమణ్యం**
సంపాదకులు



**బోడేపూడి వెంకట సుబ్బారావు (బీవీఎస్ఆర్)**
మేనేజింగ్ డైరెక్టర్ - మహానాడు మీడియా

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




# మీరు సరిగ్గా పనిచేయడం లేదు!

- మన పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లడం లేదు
- విశాఖ స్టీల్ ప్యాకేజీ మన ఒత్తిడి ఫలితమే
- అయినా మీరు సరిగా ప్రచారం చే యలేకపోయారు
- మీడియాలో వచ్చే వ్యతిరేక వార్తలపై మాట్లాడరేం?
- మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలేదా?
- మీ మౌనం వల్ల అవి నిజమనుకునే ప్రమాదం లేదా?
- కౌంటర్లలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలం
- 14-19లో కష్టపడినా ఫలితం లేకపోవడానికి అదే కారణం
- మీరు నిరంతరం జనంలోనే ఉండాలి
- ప్రభుత్వ పథకాలు జనంలోకి వెళ్లకపోతే ఎంత చేసినా ఏం ప్రయోజనం
- ఖజానా పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది
- ఊహించిన దానికంటే భయంకరకంగా ఉంది
- ఎఫ్ఆర్బీఎం సున్నా అయిపోయింది
- కొత్త అప్పులు కూడా పుట్టేలా లేదు
- కేంద్ర సహకారంతో నెట్టుకొస్తున్నాం
- 95-99 మాదిరిగా పనిచేస్తేనే ఫలితాలు
- మే-జూన్ నుంచి అన్నదాన, సుఖీభవ అమలు
- కడపలో రెండు రోజుల పాటు మహానాడు
- మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తి
- కార్యకర్యలపై కేసులు క్రమంగా తొలగిస్తున్నాం
- అచ్చెన్నాయుడుపై కేసు ఎత్తేశామన్న లోకేష్
- దావోస్ ప్రచారంలో విఫలమయ్యామన్న యనమల
- నేను ఆ రాత్రి వచ్చేయడం వల్ల మిస్సయ్యానన్న బాబు
- టీడీపీ పొలిట్బ్యూరో భేటీ



(మార్తి సుబ్రహ్మణ్యం)

అమరావతి:"పార్టీ నేతల పనితీరు ఏ మాత్రం బాగోలేదు. పదవులు తీసుకున్నవారు పనిచేయడం లేదు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా మనం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లకపోతే ఎలా? 2014-2019 లో మనం అద్భుతంగా పనిచేశాం. కానీ పార్టీ నేతలు వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయినందుకే మనం ఓడిపోయాం. ఈసారి అలా జరగడానికి వీల్లేదు. మనం 1995-1999 మోడ్లోకి వెళ్లి పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి" అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు.

చాలాకాలం తర్వాత జరిగిన పార్టీ పొలిట్బ్యూరోలో మాట్లాడిన బాబు పార్టీ నేతల పనితీరు, పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లని వైనంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ అజెండా గురించి ప్రస్తావిస్తే, చంద్రబాబు నాయుడు దానిపై ప్రసంగించారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గతంలో తాను ఊహించినదానికంటే భయంకరంగా ఉందన్నారు. ఎఫ్ఆర్బీఎహ జీరో అయినందున, కొత్తగా అప్పులు పుట్టే అవకాశం కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం సంపూర్ణంగా సహకరిస్తున్నందున గట్టెక్కుతున్నామని, దానితో కొన్ని పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు తీసుకురాగలుతున్నామన్నారు. అయినా వాటిని కూడా ప్రచారం చేసుకోవడంలో, పార్టీ నేతలు విఫలమవుతున్నారని

మిగతా.. 2లో



# మహానాడు అక్షర యుద్ధానికి ఏడాది!

అమరావతి ఆర్తనాదాలు చేస్తున్న రోజులవి..

రాష్ట్ర రాజధాని కోసం రైతన్న రోడ్డెక్కిన రోజులు..

ఉద్యోగులు ఒకటోతారీఖు జీతం కోసం ఉద్యమిస్తున్న రోజులు..

నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి కావాలంటూ నినదించిన రోజులు..

గుంతలరోడ్లు జనం ప్రాణాలను కబళించిన రోజులు...

డీజీపీ స్థాయి అధికారి సైతం వేధింపులకు గురైన రోజులు..

ఎంపీ గుండెలపైనే కూర్చుని మృత్యుగీతం ఆలపించినా పట్టించుకునే దిక్కులేని రోజులవి..

స్వేచ్ఛా పావురం రక్తసిక్తమవుతున్న రోజులు..

ప్రజాస్వామ్యవాదుల పెదాల నుంచి పదాలు రాలేని రోజులు..

హక్కులు హరించుకుపోయి నియంతల పాదాల కింద నలిగి నజ్జయిన రోజులు..

ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. వందలు.. వేల సంఖ్యలో బాధితులు అక్రమ కేసులు, జైళ్లలో మగ్గిన సందర్భం.

మైనారిటీలు, దళితులు, బీసీలు, కాపులు, కమ్మలు.. ఇలా ఒకటేమిటి? అన్ని కులాలను వేధిస్తున్న నియంతల కాలమది.

నాలుగో స్తంభమయిన మీడియా సైతం 'తాడేపల్లి పాదాల' కింద తల్లడిల్లిన సందర్భం.

స్వేచ్ఛకు సంకెళ్లు వేసి..నగ్నంగా బజారున నిలబెట్టి, ఠాణాల ముందు నిలబెట్టిన రోజులవి.

జననేత చంద్రబాబునాయుడును చెరబట్టి వికృత వికటాట్టహాసం చేసిన నియంతలు ఏలిన రోజులవి.

మొత్తంగా.. ప్రశ్నించిన వారి పనిపట్టి, జనగొంతుకలను నిర్దయగా నులిమేసిన నియంతల కత్తికి ఎదురులేని రోజులవి.

అలాంటి క్లిష్ట సమయంలో.. అలాంటి నియంతలు రాజ్యమేలిన సమయంలో.. ప్రశ్నించిన గొంతులను పది అడుగులు పాతరేసిన సమయంలో..

జనం కోసం.. నిజాలను నిర్భయంగా ఎత్తిచూసే టార్చ్బేరర్ ఒకటి అమరావతి దిక్కున ఉద్భవించింది. నాటి విపక్షనేత, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిజిటల్ మీడియా రంగంలో అద్భుతాలకు శ్రీకారం చుడుతూ.. యువ పారిశ్రామికవేత్త బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్సార్) మార్గదర్శిగా.. తెలుగుప్రజలను తెల్లారకముందే పలకరించేందుకు, ఈ - పేపర్ రూపంలో మీముందుకు వచ్చిన 'మహానాడు'కు సరిగ్గా ఏడాది!

అప్రతిహత అక్షర సమరానికి ఏడాది నిండిన రోజు!!

తొలి అడుగులోనే తప్పులు చేస్తున్న పాలకుల వీపుపై చెర్నాకోల్ వంటి కథనాలు.

తొలి అడుగునుంచే పాలకుల నియంతృత్వాన్ని చూపుడువేలితో ప్రయత్నించిన సాహసం.

తొలి అడుగునుంచే బాధితుల గొంతుకై, సర్కారును నిగ్గదీసి నిలేసిన మొండి ధైర్యం.. తెరవెనుక రహస్యాలు... నాలుగు గోడల మధ్య ముచ్చట్లు.. వెలుగుచూడని నిజాలు.. మరెన్నో కుంభకోణాలను 'తొలిసారి' వెలుగులోకి తెచ్చిన ఘటనలు ఎన్నో.. ఎన్నెన్నో!

ఇవన్నీ 'మహానాడు'కే సాధ్యమయింది.

మంచిని మెచ్చుకునే 'మహానాడు'కు.. చెడును చీల్చి చెండాటమూ తెలుసు. అందుకు ఎవరూ మినహాయింపు కాదు. తొలిరోజున తొలిపలుకుల్లో చెప్పినట్లుగా.. అన్నీ నిజాలే చెబుతాం. అబద్ధం చెప్పం.. నాడు-నేడు అదే మా ట్యాగ్లైన్!

సద్విమర్శలే కాదు.. నిర్మొహమాట వ్యాఖ్యలకూ వెనుదీయని నైజం 'మహానాడు' సొంతం. మాకు ఇజం లేదు. నిజాలే మా ఇజం!

నాటి నుంచి నేటి వరకూ అదే సిద్ధాంతం!!

పెద్ద పత్రికలకు ధీటుగా.. రాశిలోను, వాసిలోనూ ఎక్కడా తగ్గకుండా సంచలన వార్తలకు వేదికగా మారడానికి కారణం మా మొండి ధైర్యమే. అదే మా పెట్టుబడి!!!

అందుకే 'మహానాడు' తెలుగు డిజిటల్ మీడియా రంగంలో ఆవిర్భవించిన ఏడాదిలోనే, లక్షలాదిమంది పాఠకుల మనసును గెలుచుకుంది. ఇది మీ విజయం. 'మహానాడు' మీది. ఇది మీ ఏడాది బిడ్డ. ఆశీర్వదించండి!

(మార్తి సుబ్రహ్మణ్యం)

బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి

# గద్దరన్న పేరు పెడతా

- కేంద్రం మిథ్య
- గద్దరన్నను మరోసారి కించపరిస్తే ఆ పార్టీ ఆఫీస్ అడ్రస్ మార్చుకోవాల్సి వస్తుంది
- నక్లెస్ రోడ్లో గద్దర్ మెమోరియల్ ఏర్పాటు
- గద్దర్ జయంతి సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్: ప్రజా యుద్ధ నౌక గద్దర్. గద్దర్ కుటుంబం సర్వం కోల్పోయింది. వారు ఏ నాడు కంటి నిండా నిద్ర పోలేదు.నిరంతరం గద్దర్ ప్రజల్లో ఉన్నారు. గద్దర్ తన గళంతో సమాజానికి స్ఫూర్తినిచ్చారు.

మిగతా.. 2లో

# ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు!

- జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకు వెళ్ళంది
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, మహానాడు: ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ను కూటమి అభ్యర్థులుగా బలపరిచాం. ఫిబ్రవరి మూడో తేదీన నోటిఫికేషన్ వస్తుంది. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి మూడోతేదీన జరుగుతాయి. ప్రతి గ్యాడ్యుయేట్ను కలిసి భారీ మెజారిటీ సాధించాలి. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు సీఎం శుక్రవారం ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ జరిపారు. ఇంకా, సీఎం ఏమన్నారంటే... ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్లో

మిగతా.. 7లో

# జనాలను అరిగోస పెడుతున్నరు!

- కరెంటు కోతలు మోపైనయి.. మంచి నీళ్లు వస్తలే.. ఇట్లనే ఉంటదా రాజ్యం ?
- రిటైర్మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా ఇస్తలేరు
- ప్రతి ఒక్కరికీ మేలు జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ రక్షణ కవచంలా నిలుస్తుంది
- రూపాయి ఆదాయం లేకపోయినా రైతు బంధు ఆపకుండా ఇచ్చినం
- సర్వే లో 75శాతం మంది బి ఆర్ ఎస్ పాలనే బాగుందని అన్నరు
- ప్రజా పోరాటాల్లో నేను కూడా పాల్గొంటా
- మళ్ళీ తెలంగాణలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే
- బి.ఆర్.ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు




ఎర్రవెల్లి: తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఉదృతంగా ప్రత్యక్ష ప్రజాపోరాటాలు లేవదీయాల్సిన సమయం ఆసన్నమైందని బి.ఆర్.ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ రక్షణ కవచంలా నిలుస్తుందని పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జరాసంగం మండలం మేదపల్లి గ్రామం నుండి వందలాది మంది ఉద్యమ కారులు, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేసీఆర్ ని కలవడానికి గత ఐదు రోజులుగా 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, శుక్రవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు . ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశానికి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ హాజరై ప్రసంగించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 14 నెలలు ఓపిక పట్టామని, వాళ్ళు చేస్తున్న దుర్మార్గపు పాలనతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ పేర్కొన్నారు. ఎంతో కష్టపడి ఎన్నో ఏళ్ళ పాటు ఉద్యమాలు చేసి పోరాడితే తెలంగాణ

మిగతా.. 7లో



03

నారాయణ.. నారాయణ.. ఆయనే ఎందుకు 'కన్న'?



04

టకీ టకీ మని పైసలు పడుతాయన్నారు.. కానీ టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయి



05

జగన్ మళ్లీ రాడు... ఆయన అడిగింది ఒక్క ఛాన్సే!

- ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా...
- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెనుగొండ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న సీఎం
- అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ
- అనంతరం గురుపీఠం నిర్మాణానికి చంద్రబాబు శంకుస్థాపన



శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

పెనుగొండ, మహానాడు: పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

2

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025 ||

# మీరు సరిగ్గా పనిచేయడం లేదు!

మొదటి పేజీ తరువాయి..

అసంతృప్తి వ్యక్తం చేశారు.

విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ కోసం తాను ఎంతో కష్టపడి, ఆర్థికమంత్రితో అర్ధరాత్రి మీటింగు పెట్టి 11,400 కోట్ల రూపాయల ప్యాకేజీ సాధించినా, దానిని సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు విఫలమయ్యామని అసంతృప్తి వ్యక్తం చేశారు.

'కేవలం నా ఒత్తిడి వల్లే కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించింది. ఆర్ధికమంత్రి, ఉక్కుమంత్రిని ఒప్పించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. దానితో ప్రధాని ప్యాకేజీ ప్రకటించారు. దానివల్ల వేలాదిమంది



ఉద్యోగులకు మేలు జరిగింది. అయినా మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడలేదు. కొంతమంది మాత్రమే మాట్లాడారు. మనం సాధించిన విజయాలు కూడా జనాలకు చెప్పకపోతే ఎలా? మీరంతా ఎందుకింత నిర్లిప్తంగా ఉన్నారో నాకు అర్ధం కావడం లేద'ని చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు.

పార్టీ-ప్రభుత్వంలో జరుగుతున్న వ్యవహారాలపై మీడియాలో వస్తున్న వ్యతిరేక కథనాలను మంత్రులు-ఎమ్మెల్యేలు ఖండించకపోవడంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంత్రుల శాఖలు, వారి నియోజకవర్గాల్లో జరుగుతున్న వాటిపై మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి. వాటిని ఖండించకపోవడం వల్ల ప్రజలు అవి నిజమనుకునే ప్రమాదం ఉంది. దానివల్ల అంతిమంగా పార్టీకేకదా నష్టం" అని ప్రశ్నించారు. ఇకపై మీడియాలో వచ్చే వ్యతిరేక కథనాలపై స్పందించాలని ఆదేశించారు.

కాగా పార్టీ కార్యకర్తలు తమపై వైసీపీ ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులను తొలగించాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని మాజీ మంత్రి ఒకరు సూచించారు. డిజిపీని సమన్వయం చేసుకుని, తమతో ఎస్పీతో అనుసంధానం చేసేలా చూస్తే, ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని సూచించారు. అయితే దానిపై స్పందించిన లోకేష్.. కార్యకర్తలపై కేసు వ్యవహారాన్ని తాము సీరియస్‌గానే తీసుకుంటున్నామన్నారు. పార్టీ కార్యకర్తలపై కేసులు ఐదారు దశల్లో ఉన్నాయని, వాటిని తమ ఆఫీసు నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. మంత్రి అచ్చెన్నాయుడుపై వైసీపీ సర్కారు పెట్టిన అక్రమ కేసును తొలగించామని చెప్పారు.

ఇక మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఇటీవలి చంద్రబాబు-లోకేష్ దావోస్ పర్యటన గురించి ప్రస్తావించారు.

దావోస్ పెట్టుబడుల అంశాన్ని ప్రచారం చేసుకోవడంలో మనం విఫమలయ్యామని, అదే తెలంగాణ-మహారాష్ట్ర సీఎంలు మీడియాకు చెప్పడంలో సక్సెస్ అయ్యారని యనమల అన్నారు. దానికి స్పందించిన చంద్రబాబు.. ఆరోజు రాత్రి తాను ఢిల్లీ నుంచి వచ్చేయడం వల్ల ఆవిధంగా జరిగిందని, లోకేష్ ఆఫీస్ దానిని మానటరింగ్ చేసిందని వివరించారు. మళ్లీ స్పందించిన యనమల.. మీరు దావోస్ నుంచి వచ్చి, అమరావతిలో ప్రెస్‌మీట్ పెట్టడం వల్ల అది కవర్ అయిందని వ్యాఖ్యానించారు. మహానాడును మే 27,28న కడపలో నిర్వహించాలని నిర్ణయించి నట్లు చెప్పారు. కడప అయితే అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా వారికి దగ్గరలో ఉంటుందని, వసతి సౌకర్యాలు కూడా బాగా ఉంటాయని వివరించారు.

కాగా మే-జూన్ నుంచి అన్నదాత, సుఖీభవ పథకాలు ప్రారంభించబోతున్నట్లు చంద్రబాబు పార్టీ నేతలకు వె ల్లడించారు. ఆర్ధిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఒక్కో పథకాన్ని ప్రారంభిస్తాం. ప్రజలకు ఇచ్చిన మాట కచ్చితంగా నిలబెట్టుకుంటామని బాబు స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక తర్వాత, రాష్ట్ర-జాతీయ కమిటీల ఎన్నికలు ఉంటాయని చెప్పారు.



ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



డిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



## రాష్ట్రానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకుంటున్నాను. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని పరమేశ్వరి కన్యక అవతారం దాల్చారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ దేవి ఆత్మార్పణ చేస్తూ అగ్నిప్రవేశం చేశారు. యువగళం పాదయాత్ర లో హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాను అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్ర వారం ఒక ప్రకటనలో కోరారు.

## బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి

# గద్దరన్న పేరు పెడతా

గద్దరన్నతో నాకు ఎంతో అనుబంధం ఉంది. గత పదేళ్లలో రాజకీయ పరమైన ఇబ్బందులు ఉన్నప్పుడు, ఒంటరిగా అనిపించి నప్పుడు గద్దరన్నతో మాట్లాడేవాన్ని. పోరాటానికి ప్రజల గుర్తింపు ఉంటుందని నాలో స్ఫూర్తి ని నింపేవారు.

చరిత్రపుటల్లో గద్దర్‌కు ఒక పేజీ ఉండేలా నిర్ణయం తీసుకోవాలని భావించాం. గద్దర్‌కు లక్షలాది మంది అభిమానులున్నారు. ఒక గొప్ప వ్యక్తి గద్దర్ ను గుర్తించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్ఫూరినివ్వాలని ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి ని అధికారికంగా నిర్వహిస్తోంది. గద్దర్ అవార్డు ఏర్పాటు చేసి భట్టి విక్రమార్క కు బాధ్యత అప్పగించాం. గద్దర్ మరణం సమాజానికి చేరకుండా ఆ నాటి ప్రభుత్వం





ప్రయత్నించింది.

గద్దర్ ఒంటరి కాదు... అందరం ఉన్నామని చెప్పి ఎల్బీ స్టేడియానికి ఆయన భౌతిక కాయాన్ని ప్రజల సందర్శన కోసం తీసుకెళ్లాం. ప్రభుత్వం ఎల్బీ స్టేడియం గేట్లకు తాళాలు వేస్తే అధికారులను హెచ్చరించి తెరిపించాను. ఒక వీరుడి మరణం స్ఫూర్తిని అందరం తీసుకున్నాం. లక్షలాది మంది యోధులను , పోరాట స్ఫూర్తిని ఇచ్చిన సిద్ధాంతకర్తగా గద్దర్ ను చూడాలి. గద్దర్ సైద్ధాంతిక కట్టుబాటు తో చివరి శ్వాస వరకు కొనసాగారు. చుక్కా రామయ్య, అందె శ్రీ, జయధీర్ తిరుమల్ రావు, గోరేటి వెంకన్న , గద్దర్ కు పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదించాం. వీరెవ్వరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదు. కేంద్ర ప్రభుత్వం అనేది మిథ్య. రాష్ట్రాల కలయికనే దేశం. నాతో విభేదించినా నాలుగు కోట్ల సమాజం కోసం మమేకం అయినవారిని గుర్తించాలన్నదే మా అభిమతం. పక్క రాష్ట్రంలో ఐదు గురికి పద్మ అవార్డులు ఇచ్చారు.. తెలంగాణ ప్రతిపాదించిన ఐదుగురు ఎందులో తక్కువ? ప్రధానమంత్రికి మా నిరసన తెలియజేస్తు లేఖ రాశాం.భవిష్యత్తులోనైనా తమ తప్పును సరిదిద్దుకుంటారని భావించాం.

కేంద్ర మంత్రి ఒకరు ఇష్టానుసారంగా మాట్లాడాడు. గద్దరన్న ను మరోసారి కించపరిస్తే ఆ పార్టీ ఆఫీస్ అడ్రస్ మార్చుకోవాల్సి వస్తుంది. నీ పార్టీ ఆఫీసు గద్దరన్న రాష్ట్రంలో ఉంది గుర్తు పెట్టుకో. నీ పార్టీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి గద్దరన్న పేరు పెడతా.. ఏం చేస్తారు? గద్దర్ ను గేటు బయట కూర్చొపెట్టిన ఆయన గేట్లు బద్దలు అయ్యాయి. గేటు బయట కూర్చొపెట్టిన ఆయన కు పట్టిన గతే బీజేపీ నాయకులకు పడుతుంది. కేంద్రాన్ని ఇక అడగం. మేమే సంతకం పెడతాం.

సైద్దాంతిక విభేదాలపైన చర్చ చేసే వాళ్లు , గౌరవించే వాళ్లు లేరా? నన్ను విమర్శించే వారి మాటల్లోని మంచిని తీసుకుంటా. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ. ఈ ప్రభుత్వం ప్రజలది. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ఆ విధానాలను కొనసాగిస్తాం. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో ఏ నాడు దళితుడిని వైస్ ఛాన్స్ లర్ గా




నియమించ లేదు.. మేము నియమించాం. సామాజిక న్యాయాన్ని గుర్తు పెట్టుకొని యూనివర్సిటీ వీసీలను నియమించాం.

### గద్దర్ ను వ్యక్తులు గుర్తించనంత మాత్రాన విలువ తగ్గదు.

కోహినూర్ వజ్రం విలువ ఏ నాడు తగ్గదు. గద్దర్ స్ఫూర్తి మన దగ్గరుంది. మహాత్మా గాంధీనే గుర్తించని వారు గద్దర్ గుర్తిస్తారని ఎలా అనుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప వ్యక్తుల గౌరవం తగ్గకుండా చూస్తుంది. జీవో ఇచ్చేంత వరకు గద్దర్ కూతురు వెన్నెలకు పదవి ఇస్తున్నట్లు తెలియదు. గద్దర్ స్ఫూర్తి ని కొనసాగించడానికి ప్రభుత్వాన్ని ఆశ్వీరదించండి. కంచె అయిలయ్య సూచన మేరకు మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవు. సలహాలు, సూచనలను పాటిస్తుంది. గద్దర్ గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. నక్లెస్ రోడ్ లో గద్దర్ మెమోరియల్ ఏర్పాటు కోసం నిర్ణయం తీసుకుంటాం.



## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు చేశారు.

ముందుగా ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మత్యాగం, శాంతి, ధర్మ నిరతికి ప్రతిరూపం అమ్మవారు. దేశ వ్యాప్తంగా ఆర్య వైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

### దేవుని వరం వాసవీ మాత దర్శనం

భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి జన్మించింది. గుణవంతురాలైన వాసవిమాత సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు



అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లిచేసుకోవాలని భావించి ఆమె తల్లిదండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తన వల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్ధేశంతో అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం, మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవి దేవి దర్శనమిచ్చారు. అప్పటినుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారు. దేశవ్యాప్తంగా వాసవిమాతకు ఆలయాలు ఉన్నాయి. ఆలయంలో 90 అడుగుల అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠించారు. ఏడు అంతస్తుల గాలిగోపురం కట్టారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకొచ్చిన దాతలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

### అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలి

వైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన







డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారు. ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించాం. 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.






జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025



## నారాయణ.. నారాయణ.. ఆయనే ఎందుకు 'కన్న'?

- 'కుల'కాలం హాయిగా సాగనీ..
- 'మున్సిపల్'లో 'కాపు' కాస్తున్న మంత్రి గారు



మొన్న ఎన్నికలు ఫలితాలు రాకముందే జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు హడావుడి చేసిన ఐఏఎస్ అధికారినే..

మళ్ళీ జగన్ రెడ్డి సీఎం అవ్వటం ఖాయం.. మంచి ముహూర్తం పెట్టించాలి..

ప్రమాణ స్వీకారానికి, స్థలం ఎక్కడ ఏర్పాట్లు చెయ్యాలి..

ఎన్నికల ఫలితాలకు ముందు, ఆ ఐఏఎస్ చేసిన హడావుడికి అనేకమంది ఐఏఎస్ అధికారులు స్టన్ అయ్యారట..

ఆశ్చర్యపోయారట..

అప్పటికే జగన్ రెడ్డికి, దగ్గరుండి నివాసం కూడా దగ్గర ఉండి కట్టించారట. ఎక్కడంటే.. అదేనండి, విశాఖపట్నంలో ఋషికొండపై, అదికూడా వందల కోట్ల ఖర్చుతో..

ఆ ఐఏఎస్ అధికారి ఆశించింది, తారుమారైంది.

వైసీపీ ఘోరంగా ఓడిపోయింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. ఆ ఐఏఎస్ అధికారికి, గతంలో సాన్నిహిత్యం వున్న, నారాయణ మున్సిపల్ శాఖకు మంత్రి అయ్యారు..



ఇంకేముంది నారాయణ.. నారాయణ అని, ఆయన పక్కన చేరారు ఆ ఐఏఎస్ అధికారి. మళ్ళీ పాత వైభోగం రాబోతుందని సంబర పడ్డారు.. కాలం కలిసొచ్చింది, కులం తోడు వచ్చింది. ముందుగా మున్సిపల్ శాఖను దక్కించుకున్నారు.

ఆ తర్వాత సీఆర్డీఏ కమిషనర్ పోస్టును కూడా, మంత్రి నారాయణ ద్వారా దక్కించుకున్నారు.

ఆ ఐఏఎస్ అధికారి ఎవరనుకున్నారు?. ఆయన పేరు కన్న బాబు! గతంలో మున్సిపల్ శాఖలో పనిచేసి, అప్పటి మంత్రి నారాయణకి సన్నిహితుడయ్యారు. ఆయన ఆడిందే ఆట. పాడిందే పాటగా అధికారం చెలాయించారు.. అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి.. రుషి కొండపై, జగన్ రెడ్డి సూచనలకు అనుగుణంగా, వందల కోట్ల ఖర్చుతో భవన నిర్మాణం జరిగింది. మొత్తం పర్యవేక్షణ దగ్గరుండి చేసింది ఐఏఎస్ అధికారి కన్నబాబేనని సీఎం చంద్రబాబు, డీసీఎం కళ్యాణ్, మంత్రి లోకేష్ కి తెలుసు. అయినా వారందరికీ కూడా ఇష్టుడే.

వీరందరూ నిజాయతీ కన్నా, అవినీతి మిన్నగా భావించారేమో? నారాయణ అలుగుతారని ఊరుకున్నారేమో. అలాంటి ఐఏఎస్ అధికారులు అంటే మంత్రి నారాయణ కి ఇష్టమేమో?!

సీఎం చంద్రబాబు, డీసీఎం కళ్యాణ్ , మంత్రి లోకేష్ లను, ఏ మాయచేసారో!?

మొత్తానికి సీఆర్డీఏ కమీషనర్‌గా కన్నబాబును నియమించేటట్లు చేశారు. అదికూడా నిజాయతీ ఐఏఎస్ అధికారిని తప్పించి.. అదండీ అసలు నిజం!

నిజాయతీపరుడిగా పేరున్న కాటమనేని భాస్కర్‌ను తప్పించి, ఏరికోరి తనకు 'కాపు'కాసే అధికారిని తెచ్చుకోవడంతో.. ముక్కుసూటి అధికారులు, నిజాయితీపరులు ఎప్పటికయినా బదిలీకి సిద్ధంగా ఉండాల్సిందేన న్న సంకేతం వెళుతోందన్న చర్చకు తెరలేచింది. ఇది 'మంచి ప్రభుత్వానికి' మంచిదా? కాదా?..

- ప్రసాద్ పెండ్యాల

## మాదిగలపై మాలలను రెచ్చగొడుతున్న రేవంత్

- అనుకూలం అంటూనే వర్గీకరణకు రేవంత్ అడ్డుపుల్ల
- కాంగ్రెస్ వర్గీకరణకు అనుకూలంగా ఉంటే వివేక్ వ్యతిరేక సభ ఎలా పెడతారు?
- ఎమ్మెల్యే వివేక్ కుటుంబం డబ్బుందనే అహంకారంతో ఛానల్, పత్రికను అడ్డుపెట్టుకుని వర్గీకరణను ఆపాలని చూస్తోంది
- ఖర్గే, కొప్పుల రాజు వర్గీకరణకు అడ్డు
- రేవంత్ మంత్రివర్గంలో మాదిగలకు చోటే లేదు
- ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన నేత కేసీఆర్
- ఫిబ్రవరి 10 లోగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే కార్యాచరణ
- మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య



హైదరాబాద్: సుప్రీంకోర్టు తీర్పు వచ్చి ఆరు నెలలు గడచిపోయింది. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. తీర్పు వచ్చిన రోజే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. మాదిగల వల్లే తాను రాజకీయంగా ఎదిగానని ఆ రోజు రేవంత్ రెడ్డి చెప్పారు. ఏ వర్గం సహకరించుకున్నా మాదిగలు తనకు సహకరించారని రేవంత్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ మాటలకు చేతలకు పొంతన లేదు. వంద రోజుల్లో వర్గీకరణ పూర్తి చేస్తామన్న మోడీ కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , కొప్పుల రాజు వర్గీకరణకు అడ్డుపడుతున్నారు. వారిని కాదని వర్గీకరణ చేస్తే తన పదవి ఊడుతుందని రేవంత్ రెడ్డి భయపడుతున్నారు. పైకి మాదిగలకు మద్దతు ఇస్తూ తెరవెనక మాలలను రేవంత్ రెచ్చగొడుతున్నారు.

రేవంత్ రెడ్డి తీరు వల్ల మాదిగ బిడ్డలు ఉద్యోగ నియామకాల్లో నష్టపోయారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చయినా నోటిఫికేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేస్తామని రేవంత్ అసెంబ్లీ లో చెప్పి మాట తప్పారు. మొదట్నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నది బీఆర్ఎస్ మాత్రమే. ఉద్యమంలోనూ ,తెలంగాణ రాష్ట్రం లోనూ ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన నేత కేసీఆర్. రెండుసార్లు వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీ లో కేసీఆర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. రెండు సార్లు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం మోడీని కలిసి, ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని కోరింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబం డబ్బుందనే అహంకారంతో ఛానల్, పత్రికను అడ్డుపెట్టుకుని వర్గీకరణను ఆపాలని చూస్తోంది. కాంగ్రెస్ వర్గీకరణకు అనుకూలంగా ఉంటే వివేక్ వ్యతిరేక సభ ఎలా పెడతారు? తెలంగాణ ఉద్యమంలో ఆటతో పాటతో ప్రజలను చైతన్య పరిచింది మాదిగ కళాకారులే. ఎస్సీ వర్గీకరణ ఎంత ఆలస్యం జరిగితే మాదిగ జాతి అంత నష్టపోతుంది.

భవిష్యత్ లో మరింత నష్టం జరగకుండా ఉండాలంటే వర్గీకరణ అమలు చేయాలి. కమిటీల పేరుతో కాలయాపన చేయడం కాంగ్రెస్‌కు అలవాటే. రేవంత్ మంత్రివర్గంలో మాదిగలకు చోటే లేదు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా మాదిగలకు అన్యాయం జరిగింది. ఫిబ్రవరి 10 లోగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే బీఆర్ఎస్ తరపున కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే విజయుడు , మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ గువ్వల బాలరాజు ,చిరుమర్తి లింగయ్య ,డాక్టర్ మెతుకు ఆనంద్ ,సుంకె రవిశంకర్ ,పార్టీ నేతలు డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ ,ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆర్థిక సర్వే రిపోర్ట్ బోగస్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్: కేంద్రం విడుదల చేసిన ఎకనమిక్ సర్వే 2024-25 నివేదిక బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై అడ్డగోలుగా వ్యాఖ్యలు చేసే కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి సమాధానం. 15 పెద్ద రాష్ట్రాలతో పోల్చితే 88శాతం సొంత పన్నుల రాబడుల్లో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ, రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిని చాటింది. మిషన్ భగీరథ పై చేస్తున్న కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ 100శాతం రూరల్ డ్రింకింగ్ వాటర్ సప్లై కలిగిన రాష్ట్రంగా తెలంగాణ ఘనత సాధించింది.



ఐటీ లో తెలంగాణ మేటి అని మరోసారి తేల్చి చెప్పిన ఎకనమిక్ సర్వే.. కర్ణాటకతో పాటు తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని వెల్లడించింది. కాళేశ్వరం సహా, తెలంగాణ నీటి పారుదల వ్యవస్థపై కాంగ్రెస్ చేస్తున్న గోబెల్స్ ప్రచారం శుద్ధ తప్పు అని నివేదిక తేల్చి చెప్పింది.

అత్యధిక ఇరిగేటెడ్ ఏరియాతో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని తేటతెల్లం చేసింది.

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో వి హబ్ దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని పేర్కొంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక, ఐటీ, నీటి పారుదల, మహిళా సాధికారతలో సాధించిన ఘనతను ఆర్థిక సర్వే లెక్కలతో సహా వివరించింది. ఎకనమిక్ సర్వే రిపోర్టు కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారం బోగస్ అని పేర్కొంది.



## ఉద్యోగులకు చైనా కంపెనీ బంపర్ ఆఫర్

- టేబుల్‌పై రూ.70 కోట్లు.. 15 నిమిషాల్లో ఎంత లెక్కపెడితే అంత మీదే
- వైరల్ అవుతున్న వీడియో

చైనాకు చెందిన హెనన్ మైన్ క్రేన్ సంస్థ.. తమ కంపెనీ ఉద్యోగులకు వార్షిక బోనస్‌గా రూ.70 కోట్లు ఇచ్చింది. 60 నుంచి 70 మీటర్ల టేబుల్‌పై ఈ మొత్తాన్ని ఉంచి, ఉద్యోగులను 30 టీమ్స్ గా డివైడ్ చేసింది. ఒక్కో టీమ్ నుంచి ఇద్దరు మాత్రమే వచ్చి 15 నిమిషాల్లో ఎంత లెక్కపెడతారో అంత ఆ టీమ్ తీసుకోవచ్చని ఆఫర్ ఇచ్చింది. 2023 జనవరిలోనూ ఇదే విధంగా హెనన్ మైన్ క్రేన్ సంస్థ, తమ ఉద్యోగులకు రూ.70 కోట్ల బోనస్ ఇచ్చింది. ప్రపంచ ప్రజలను విస్మయానికి గురిచేస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలోవైరల్ అవుతోంది.

### ఇంకా వైసీపీవాళ్లే తెరవెనక

## పెత్తనం చేస్తున్నారంటున్నారు

- వైసీపీ మాఫియాలపై చర్యలు తీసుకోవాలని నిలదీస్తున్నారు
- మా కార్యకర్తలలే వైసీపీకి వ్యతిరేకంగా రోడ్డెక్కాలంటున్నారు
- పింక్ డైమండ్ అని కూసిన రోజే విజయసాయిరెడ్డిని జైల్‌లో పెట్టాల్సింది
- వైసీపీ అరాచకాలపై రోడ్డు ఎక్కాల్సింది మేము!
- ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారు?
- జగన్ రెడ్డి పాలనలో ఏనాడైనా డీఎస్సీలు చేపట్టారా?
- నిద్రలేచి పత్రిక తెరిస్తే ఈ రోజుకీ వైసీపీ ల్యాండ్, మైన్ మాఫియాల దందాలే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అమరావతి: ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలైనా ఏ2, ఏ2లతో పాటు అంతా తామై వ్యవహరించిన ఆ నలుగురిలో ఎవరిపైనా చర్యలు లేవని మా వాళ్లు ధర్నా చేయాలంటున్నారు. ఇంకా తెరవెనుక నుంచి వాళ్లే పెత్తనం చేస్తున్నారని వస్తున్న వార్తలు చూసి మా కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. వైసీపీ మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వారి పాపాలకు ఫలితం అనుభవించేలా శిక్షలు పడాలని మేం రోడ్డెక్కాలని టీడీపీ కార్యకర్తలు కోరుకుంటున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఇక్కడి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.

విద్యావ్యవస్థను విధ్వంసం చేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారు... వైసీపీ పాలనలో విద్యా రంగాన్ని ఎంత దిగజార్చారో అసర్ నివేదిక చెబుతోంది. పింక్ డైమండ్ అని కూసిన రోజే విజయసాయిరెడ్డిని జైల్‌లో పెట్టాల్సింది. పుంగనూరు నుంచి విశాఖ వరకూ ఎక్కడ చూసినా అక్రమాలు, అరాచకాలే. లెక్కకు మించి దోపిడీలు, దుర్మార్గాలు చేసిన ఏ1, ఏ2తో పాటు ఆ నలుగురినీ వదిలిపెట్టకూడదని ప్రజలందరూ కోరుకుంటున్నారని సోమిరెడ్డి అన్నారు.

ఇంకా, ఆయన ఏమన్నారంటే.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న ప్రజానీకం. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన వైసీపీ ధర్నాల పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. విద్యార్థులకు బకాయిలు పెట్టిపోయి రేపు అయిదో తేదీ ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారు? టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.700 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసింది. వైసీపీ ప్రభుత్వం వివిధ అంశాలకు సంబంధించి బకాయి పెట్టిపోయిన మొత్తంలో రూ.6 వేలు కోట్లు విడుదల చేశారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థకు సంబంధించి అసర్(యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదిక వైసీపీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోంది. ఎనిమిదో తరగతి చదువుతున్న వారిలో కొందరు మూడో తరగతి పుస్తకాలు చదవలేకపోతున్నారని వెలుగుచూడటం బాధాకరం. నాడు-నేడు అని సొంత డప్పుకొట్టుకున్న జగన్ రెడ్డి చివరకు స్కూళ్లలో మరుగుదొడ్ల సమస్యను కూడా తీర్చలేకపోయారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేసినందుకు అసర్ నివేదిక చూసి సిగ్గుతో తలదించుకోవాలి. వైసీపీ పాలనలో చేసిన పాపాలపై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీకి రూపకల్పన చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. జగన్ రెడ్డి పాలనలో ఏనాడైనా డీఎస్సీలు చేపట్టారా...టీచర్ పోస్టులు భర్తీ చేశారా? నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నారు. వ్యవస్థలను సర్వ నాశనం చేసిన వైసీపీ సర్కారు పాపాలపై ధర్నాలు చేయాల్సింది మేము. నిద్రలేచి పత్రిక తెరిస్తే ఈ రోజుకీ వైసీపీ ల్యాండ్, మైన్ మాఫియాల దందాలే చదువుకోవాల్సివస్తోంది.

## గిరిజన మహిళను అవమానించడం బాధాకరం

- సోనియా వ్యాఖ్యలు భారతీయుల మనోభావాలను దెబ్బతీశాయి.
- బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి



హైదరాబాద్: రాష్ట్రపతిపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. "బోరింగ్", "రబ్బరు స్టాంప్" అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడియే. రాష్ట్రపతి హోదాను కించపర్చడం, గిరిజన మహిళను అవమానించడం దారుణం. గాంధీ కుటుంబం కాకుండా ఇతర వ్యక్తులు ఉన్నత పదవులు చేపడితే సహించలేరు. గిరిజన మహిళను అవమానించడం బాధాకరం.

సోనియా వ్యాఖ్యలు భారతీయుల మనోభావాలను దెబ్బతీశాయి. కాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం, దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను, కేంద్ర ప్రభుత్వ పథకాలతో దేశ ప్రజలకు జరిగిన ప్రయోజనాలను వివరించారు.

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రాష్ట్రపతిపై "బోరింగ్", "అలసి పోయారు", "రబ్బరు స్టాంప్" అంటూ విమర్శలు చేయడం, కాంగ్రెస్ పార్టీ రాజకీయ అహంకారాన్ని ప్రతిబింబిస్తోంది. మహిళా సాధికారత గురించి మాటలు వల్లెవేసే కాంగ్రెస్ నాయకులు.. ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని గౌరవించాలనే విజ్ఞత లేకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయడం అంటే దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసి నట్లుగానే భావిస్తున్నాం.





## విద్యకు పెద్దపీట

- ప్రభుత్వ పాఠశాల, కాలేజీ, వర్శిటీలను నిర్లక్ష్యం చేస్తే అది ప్రజాద్రోహమే
- మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మొగిలిగిద్ద గ్రామానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు
- గ్రామంలో పాఠశాల నూతన భవనం, గ్రంథాలయ భవన నిర్మాణాల కోసం రూ.10 కోట్లు మంజూరు
- గ్రామంలో రోడ్ల నిర్మాణాల కోసం(మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) క్రింద రూ.5కోట్ల రూపాయల మంజూరు
- గ్రామ పంచాయతి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ.50 లక్షలు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 లక్షలు



మొగిలిగిద్ద: ఈ గ్రామాన్ని, పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. 150 సంవత్సరాల ఈ పాఠశాల గొప్పతనాన్ని వివరించారు. హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావులాంటి వారిని ఈ పాఠశాల మనకు అందించింది. ఎంతో మంది మేధావులను అందించిన పాఠశాల ఇది.

తెలంగాణలో ఈ గ్రామాన్ని, పాఠశాలను అభివృద్ధి భావితరాలకు ఒక చరిత్రగా అందించాల్సిన అవసరం ఉంది. అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ గ్రామానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేశాం.

ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించి పాఠశాలలను బలోపేతం చేశాం. 31 వేల మంది ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచాం. పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకు రావాలనే ఉక్కు సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. వైస్ ఛాన్సలర్స్‌ను నియమించి యూనివర్సిటీలను బలోపేతం చేసుకున్నాం.

ప్రొఫెసర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు వారి రిటైర్మెంట్ వయసును 65 కు పెంచాం. బడ్జెట్ లో 7 శాతం బడ్జెట్ విద్య కోసం కేటాయించాం. ప్రభుత్వ పాఠశాలల్ని, కళాశాలలను, యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తే అది ప్రజలకు ద్రోహం చేయడమే. అందుకే విద్య కోసం బడ్జెట్‌ని 7 శాతం నుంచి దశలవారీగా 15 శాతం వరకు పెంచుకుంటూ వెళతాం.

సాంకేతిక నైపుణ్యం పెంచి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభిం చుకున్నాం. క్రీడల్లో మట్టిలో మాణిక్యాలని వెలికి తీసేందుకు త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించికోబోతున్నాం. హైదరాబాద్ ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించి పాఠశాలల ప్రతిష్ట పెంపొందించాలి. లోపాలను సవరించుకుని విద్యా ప్రమాణాలు పెంచుకుందాం.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025 ||


# రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్

- ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్ ను బాధ్యతల నుంచి తొలగించాలి
- ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారు
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్:** నీళ్ల మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ బురదరాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడింది. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలి. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలి. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారు. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోంది. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్ లా పనిచేస్తున్నారు. కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్ లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్ ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణా ట్రైబ్యునల్ లో రాష్ట్రం తరఫున బలంగా వాదనలు వినిపించాలి.

కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారింది. ఎంతో మంది మేధావులు, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణం. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని




ముందుకెళ్లాం. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారు.

కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించాం. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశాం. మిషన్ కాకతీయ ద్వారా 15 లక్షల నీళ్లించుకోవడం జరిగింది. కేవలం చెరువులను బాగు చేసుకోవడం వల్ల 9.6 టీఎంసీల నీటిని ఒడిసి పట్టుకున్నాం.

తెలంగాణ ఏర్పడే సమయానికి 68 లక్షల టన్నుల వరి పండితే... 2022-23 నాటికి కోటి 68 లక్షల టన్నుల ధాన్యం. వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానానికి ఎదిగింది. ఇన్ని చేసినా పదేళ్లలో ఏమి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణా జలాలను వినియోగంలోకి తెచ్చుకోడానికి కేసీఆర్ కష్టపడ్డారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పరిపాలించి ప్రాజెక్టుల్లో పల్లేర్లు మొలిపించారు.

కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం పైరవీలు చేసుకున్నారు తప్ప ప్రాజెక్టుల కోసం కొట్లాడలేదు. గట్టిగా జై తెలంగాణ అంటే... వెంటనే ఫేక్ ప్రాజెక్టును శంకుస్థాపనలు చేసేవారు. వైఎస్ఆర్ పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు ద్వారా ఆంధ్రా ప్రాంతానికి మన జలాలను తరలించారు. అదే ఒరవడిని జగన్, చంద్రబాబు కొనసాగించారు. అందులో భాగంగానే ఏపీ ప్రభుత్వం రాయలసీమ, బనకచర్ల ప్రాజెక్టులను చేపడుతున్నాయి. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే.. ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింప జేశారు. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారు. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయి. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగట్టారు.

బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా, ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు కిటకిట

- మొరాయిస్తున్న సర్వర్లు
- జనం అసహనం

**అమరావతి:** గుంటూరు, విజయవాడ, విశాఖ, కర్నూలు, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలాయాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. పాత ధరలతో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీగా తరలివస్తున్నారు. ఫిబ్రవరి 1 నుంచి నూతన రిజిస్ట్రేషన్ ధరలు అమల్లోకి వస్తున్న సంగతి తెలిసిందే. కొద్దిమేర రిజిస్ట్రేషన్ విలువలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో, గత కొన్ని రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద విపరీతమైన రద్దీ కనిపిస్తోంది. క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు, ఇతర రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారితో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి.

ఒక్కసారిగా రద్దీ పెరగడంతో సర్వర్లు






మొండికేస్తున్నాయి. దాంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిదానంగా సాగుతోంది. ఉదయం వచ్చిన వారు సాయంత్రం వరకు, ఒక్కోరోజు తర్వాత రోజు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సర్వర్లు స్లో అవుతుండటంతో క్యూలో నిల్చున్న ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లు ఇప్పుడే చేయించుకుంటే కొంత డబ్బు లయినా మిగులుతాయన్న ఆశతో, జనం రిజిస్ట్రార్ ఆఫీసులకు క్యూలు పెడుతున్నారు.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం.. ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి!

- రాష్ట్ర ఖజానా ఖాళీ - ఉద్యోగుల జీతాలకూ సమస్యే
- పెట్టుబడుల ఆహ్వానం - కేవలం మాటల మూటలే
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్:** తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి. ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.


రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజరారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధ వార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూసకుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారు.

కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి,డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురి చేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడింది.

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు



పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని, ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2-3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం.


రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

# టకీ టకీ మని పైసలు పడుతాయన్నారు..
# కానీ టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయి

- ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయింది
- కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారు
- తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్పర్సన్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు అంటే మురికి కూపాలుగా ఉండేవి. బల్దియాలు అంటే ఖాయా పియా చల్దియా అనే సామెత ఉండేది. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెసిఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్ తో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అందుకే అర్థిక ఇంజన్లుగా ఉన్న పట్టణాలను, వాటి సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టాం. పట్టణీకరణ అపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి.. పట్టాణాల విస్తరణ అపడం వీలు కాదు కానీ, ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుంది. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశాం. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచాం. 10 సంవత్సరాలు పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం వంటి నిరంతర ఫోకస్ తోనే తెలంగాణలోని పట్టణాలు ఈరోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయి. తెలంగాణ పట్టణాలకు పది సంవత్సరాల్లో అనేక జాతీయ అవార్డులు దక్కాయి. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్పర్సన్లు కౌన్సిలర్లు పట్టణాల అభివృద్ధి కోసం అద్భుతంగా పనిచేశారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారు

పదవీకాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలి. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టాం. కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా




ప్రజలకు పరిపాలన మరింత దగ్గర అయింది. మన ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగింది.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటు పడటంతో పాటు, ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయింది. ఈ ప్రభుత్వం వచ్చినాక కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

కానీ అదే నల్లగొండ పట్టణంలో నాలుగు నెలలుగా సిబ్బందికి జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదు. నా నల్లగొండ పర్యటన తర్వాత నన్ను బచ్చగాడు అంటున్న మంత్రి.. సీనియర్ అయ్యుండి పట్టణ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. మోసపూరిత 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు పాలన చేయడం రావడం లేదు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారు కానీ టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయి. ఆరున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇవ్వనేలేదు అంటూ అబద్ధాలు చెబుతుంది. ఈ విషయం అప్పటి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుంది. డూప్లికేట్ గాంధీలకు తెలంగాణ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బుద్ధి ఇవ్వాలని మహాత్ముడి విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చాము









# భూ కబ్జాలు, దోపిడీలతో పాటు పలు సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు

- వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే బడేటి చంటి

**అమరావతి:** విజయనగరం జిల్లా భోగాపురం మండలం తూడెం గ్రామానికి చెందిన డెక్కలి చిట్టితల్లి విజ్ఞప్తి చేస్తూ.. అన్నవరం పంచాయతీలో ఉన్న తమ భూమిని 40 సంవత్సరాలకు పైగా సాగు చేసుకుంటున్నామని.. అయితే గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన వారు అక్రమంగా తప్పుడు పత్రాలతో తమ భూమిని కొట్టెయాలని చూశారని.. దీనిపై ప్రశ్నిస్తే తమపై రౌడీలతో దాడులకు వస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేతలు మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే బడేటి చంటిలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం నందు రజకులకు కేటాయించిన స్థలంలో మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు సహకారంతో కళ్యాణ మండపాన్ని నిర్మించుకోవడం జరిగిందని.. ఆ కళ్యాణ మండపానికి అవసరమైన ఫర్నీచర్ తాము సమకూర్చుకున్నాక.. రజకులందరూ ఐక్యంగా ఉండాలని అమరావతి రజక ఐక్యవేదికను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని.. అయితే అందులో అందరూ టీడీపీకి సానుకూలంగా ఉండటంతో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కళ్యాణ మండపం తాళాలు పగలకొట్టి రాత్రికి రాత్రే కళ్యాణమండపంలోని ఫర్నీచర్‌ను దొంగిలించుకుపోయారని అందులో చెరుకూరి వెంకటగిరి, మర్రిపూడి రాంబాబు, దావులూరి శ్రీనివాసరావు, కురిచేటి కోటేశ్వరరావు, ఇంకొల్లు మల్లిఖార్జునలు ఉన్నారని వారిపై చర్యలు తీసుకొని పోయిన ఫర్నీచర్ తీరిగి ఏర్పాటు చేసేలా చూడాలని అమరావతి రజక ఐక్యవేదిక





నాయకులు నేతలకు విజ్ఞప్తి చేశారు.

- గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన షేక్ మౌలాలి విజ్ఞప్తి చేస్తూ.. తన మనవరాలైన అమిరున్ ను సత్తెనపల్లికి చెందిన సయ్యద్ సుభాని కుమారుడు సయ్యద్ రఫికి ఇచ్చి వివాహం చేయగా.. ఆరునెలల గడవకుండానే అదనపు కట్నం కోసం తన మనవరాల్ని హతమార్చారని నింధితులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నేడు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- గుంటూరు జిల్లా గూంటూరులోని రెడ్డిపాలెంకు చెందిన చింతమనేని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. తనకు అమ్మిన స్థలాన్ని మళ్లీ మరోకరికి అమ్మిన వ్యక్తులపై కేసు పెడితే పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని.. అక్రమార్కులను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశాడు.
- కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతెకుడ్లూరు గ్రామానికి చెందిన ఈరన్న విజ్ఞప్తి చేస్తూ.. గత 50 సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరుపై ఆన్‌లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడంలేదని.. దయ చేసి తాము సాగు చేసుకుంటున్న భూమి ఆన్‌లైన్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- భూమి ఆక్రమణపై కోర్టులో కేసు నడుస్తున్నా.. తమ భూమిని ఆక్రమణదారుడు చదును చేసుకుంటున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం శేక్షానపల్లి గ్రామానికి చెందిన కె. తేజోనాథ్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి వేడుకున్నాడు.
- కేంద్ర ప్రభుత్వం పూసల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సుముఖంగా ఉన్నందున ఏపీ ప్రభుత్వం పుసల కులంపై బీసీ (ఏ) నుండి ఎస్టీగా మర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సంచార జాతుల సెల్ కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా కలికిరి మండలం మర్రికుంటపల్లి గ్రామానికి చెందిన ఏ. శ్రీనివాసులు విజ్ఞప్తి చేస్తూ.. తాము ఎస్సీలమని తమ పూర్వికుల నుండి తాము సాగు చేసుకుంటున్న భూమిపై అగ్ర కూలాలకు చెందిన వ్యక్తుల కన్ను పడిందని.. తమ కుటుంబాన్ని చంపి భూమిని కొట్టేయాలని వారు యత్నిస్తున్నారని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు.
- గత ప్రభుత్వానికి తొత్తులుగా ఉండి టీడీపీ కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టి అక్రమ కేసులు పెట్టిన సీఐలు బీమానాయక్, రామకోటలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా దర్శికి చెందిన నాలి మధు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, ఫిబ్రవరి 2025

అచ్చంపేట మండలం కొండూరుకు చెందిన 11 ఏళ్ళ బాలుడు జూనుబోయిన నాగ వెంకట్ చిన్న నాటి నుండి వయసుతో పాటు కిడ్నీ వృద్ధి చెందకపోవడంతో అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని వైద్యుల దృష్టికి తీసుకెళ్లడంతో వైద్యం కోసం 18 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో బాలుడి తండ్రి శ్రీను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ని కలిసి పరిస్థితిని వివరించారు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చేయూతనందించాలని సిఫారసు చేశారు. వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయ్యాయి. ఈ చెక్కును నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బాలుడి తల్లిదండ్రులకు అందించారు.





## సంజయ్‌పై సస్పెన్షన్‌ను మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు

అమరావతి: సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్‌ను మే 31 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంజయ్ అఖిల భారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారంటూ ప్రభుత్వం ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే ఆయనపై సస్పెన్షన్ ను మరో 4 నెలలు పొడిగించారు. సంజయ్‌పై వచ్చిన అభియోగాలపై ఏర్పాటైన విచారణ కమిటీ సిఫారసులతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయనపై వచ్చిన అభియోగాల మేరకు గతేడాది డిసెంబరు 3న సస్పెన్షన్ ఆదేశాలు ఇచ్చారు.

## ఎస్ఐ ఆత్మహత్య!

తణుకు, మహానాడు: పశ్చిమ గోదావరి జిల్లాలో తుపాకీతో కాల్చుకొని ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడ్డారు. తణుకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న ఏజీఎస్ మూర్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. మూర్తి ఇటీవల పలు ఆరోపణలు నేపథ్యంలో సస్పెండ్ అయ్యారు. శుక్రవారం ఉదయం పీఎస్‌కు వచ్చిన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు.



సత్తెనపల్లి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు నిర్వహించిన సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ.




రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ ను శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అంగన్వాడీ సెంటర్లో చిన్నారుల హాజరు శాతాన్ని, చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని, కోడిగుడ్లను పరిశీలించారు.

## రథసప్తమికి పకడ్బందీ ఏర్పాట్లు

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల, మహానాడు: రథసప్తమికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో టీడీడీ పాలకమండలి సమావేశం శుక్రవారం జరిగింది. బీఆర్ నాయుడు మాట్లాడారు. ఏడు వాహనాలపై రథసప్తమి నాడు స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. 2 నుండి 3 లక్షల మంది భక్తులు ఆ రోజు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశాం.

ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో ఎస్ఎస్‌డీ టోకన్లు జారీ నిలిపివేశాం. 1250 మంది పోలీసులు,1000 మంది రథసప్తమి కి భద్రత కల్పిస్తారు. భక్తుల మధ్య తోపులాట్లకు తావులేకుండా ఆక్టోపస్, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఏపిఎస్పీ, అగ్నిమాపక దళాలు ఏర్పాటు చేశాం. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లో వేచిఉండే భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలు సిబ్బంది పంపిణీ చేస్తారు.



గుంటూరు అర్బన్ బ్యాంక్ 17వ నూతన శాఖను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు బూర్ల రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజులలో అర్బన్ బ్యాంక్ సేవలు ప్రజలకు ఇంకా అందించాలని మరిన్ని శాఖలు ప్రారంభించుకోవాలని చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ నూకవర బాలాజీ, ఎర్రం శెట్టి సూరిబాబు, అధికారులు, డైరెక్టర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యంపై ప్రజా ప్రభుత్వం దృష్టి

- మహిళల అభివృద్దే కేంద్రంగా నిధుల కేటాయింపు
- బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్:ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రంగాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.. ఈ రంగాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

విద్యపై పెట్టుబడి మూలంగా గొప్ప మానవ వనరులు రాష్ట్రంలో అభివృద్ధి చెందుతాయి ఫలితంగా ప్రపంచాన్ని ఏలే శక్తి తెలంగాణకు దక్కుతుందని ఆయన అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నామని ఇప్పటికే 60 స్కూళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

మహిళలకు విద్యను అందిస్తే ఆ ఫలితం కేవలం ఆమెకే కాకుండా కుటుంబానికి.. సమాజానికి మేలు జరుగుతుందని వివరించారు. కుటుంబ వ్యవస్థ దేశానికి బలం.. ఆ కుటుంబ వ్యవస్థను నడిపించే శక్తి అమ్మ, భార్య, సోదరీ రూపంలో ఉన్న మహిళ అని అభివర్ణించారు.

ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మహిళల అభివృద్ధికి అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నామని వివరించారు, వారికి చదువు, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మహాలక్ష్మి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని.. విద్యార్థినీలు కళాశాలలకు వెళ్లేందుకు, మహిళలు ఉచితంగా పని ప్రదేశాలకు వెళ్లేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని వీటితో రాష్ట్ర ప్రభుత్వం ఆగిపోదని తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో 1,000




మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. సహజంగా వీటిని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తారు అందుకు భిన్నంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు కేటాయిస్తుందని తెలిపారు.

సోలార్ విద్యుత్ లో పెట్టుబడుల కోసం బ్యాంక్ లింకేజీ ఇప్పించడం, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేయడం మహిళలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ తరహా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పథకం దేశంలోనే గొప్ప పథకంగా అభివర్ణించారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దబోతున్నామని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని, వారి తరఫున వడ్డీని ఆర్థిక శాఖ చెల్లిస్తుందని వివరించారు.

ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ కు ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన ఇందిరాగాంధీ మహిళలు ఏ పనినైనా చేయగలరని నిరూపించారని తెలిపారు. 1959లో 15 మంది విద్యార్థినీలతో ప్రారంభమైన సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ప్రస్తుతం 3000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థినిలు గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారని అభినందించారు.

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్!

- వాట్సప్ గవర్నెన్స్‌లాంటి ఆలోచన లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన
- సీఎం చంద్రబాబుకి, మంత్రి లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ధ ప్రజలకు మరింత చేరువ
- వాట్సప్ గవర్నెన్స్‌ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపాలన విధానం ప్రపంచానికే రోల్‌మోడల్‌గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకి , మంత్రి నారా లోకేష్ కి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న




వైసీపీ నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేక పోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్‌కి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు.

తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# జగన్ మళ్లీ రాడు... ఆయన అడిగింది ఒక్క ఛాన్సే!

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతామోహన్

గుంటూరు, మహానాడు: సుప్రీం కోర్ట్ జడ్జీల పోస్టుల్లో వర్గీకరణ కావాలి. లక్షల కోట్లు బ్యాంకుల అప్పుల్లో వర్గీకరణ కావాలి. సీఆర్‌డీఏ కాంట్రాక్టుల్లో వర్గీకరణ కావాలి. 33 మంది సుప్రీంకోర్టు జడ్జీలుంటే, ఒకే సామాజిక వర్గం (బ్రాహ్మణులు) 20 మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారు. అమరావతి కోర్టులో ఎంత మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జడ్జీలున్నారు? బ్యాంకులను జాతీయం చేసింది కాంగ్రెస్ పార్టీ, ఇందిరా గాంధీ. కానీ నేడు బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో ఎస్సీలకు, ఎస్టీలకు, వోబీసీలకు ఇస్తున్న అప్పులు 1 శాతం. మిగిలిన 99 శాతం బ్యాంకు అప్పులు ఎవరికిస్తున్నారు? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఒకాయనకు 45 వేల కోట్లు రూపాయలు అప్పులిచ్చాయి. కానీ ఆ వ్యక్తికి మోడీ సాయం చేసి, 40 వేల కోట్లు రూపాయలు అప్పులు మాఫీ చేయించాడు. పవర్ ప్రాజెక్టు పేరుతో మళ్లీ ఇంకో 10 వేల కోట్లు రూపాయలు అప్పు కావాలని అడుగుతున్నాడు అని విమర్శించారు. చింతామోహన్ ఇంకా ఏమన్నారంటే, సీఆర్డీఏ కాంట్రాక్ట్ పనుల్లో ఎంతమందికి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇచ్చారు? ఇక్కడ కావాలి వర్గీకరణ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు దళిత



విభజనే కారణం. దళిత విభజన జోలికిపోతే చంద్రబాబు నష్టపోతాడు. లోకేష్ కంటున్న కలలు కలలుగానే మిగులుతాయి.

తెలంగాణలో 100లో, 90 మంది మాదిగలున్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో వందలో 90 మంది మాలలు ఉన్నారు. నేను మాల, కాన్సిరాం మాదిగ మేమిద్దరం మంచి మిత్రులం. ఇరువురూ కలిసి ఒకే ప్లేటులో భోజనం చేశాం. ఎస్సీలు, ఓబీసీలు కలిసి ముందుకుపోయి, యూపీలో లాగా, ఏపీలో రాజ్యాధికారం వైపు పోవాలన్నదే నా కోరిక. స్టాలిన్, సిద్ధరామయ్య, మాలయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ లు ఓబీసీ వర్గం నుంచి ముఖ్యమంత్రులయ్యారు. ఏపీలో ఓబిసి ముఖ్యమంత్రి ఎందుకు కాలేకపోయారు? రాయలసీమ వాళ్లంతా ఊడికి పోతున్నారు. చెప్పుకోలేకపోతున్నారు. 60 వేల కోట్లు రూపాయలు అమరావతి పేరుతో అప్పులు తెచ్చి, ఒకే దగ్గర ఖర్చు చేస్తున్నారు. కర్నూలు పరిస్థితి తుళ్లూరుకు రాకుండా చూసుకోవాలని, చంద్రబాబుకు సూచిస్తున్నాను.

శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు ఒక్కో జిల్లాకు 5 వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. జెమిలీ ఎన్నికలతో చంద్రబాబుకే నష్టం. నాకు ఇష్టం. ఐదేళ్లు సీఎం గా ఉండాలని చంద్రబాబు కోరుకుంటున్నాడు. జగన్ మళ్లీ రాడు. ఆయన అడిగింది ఒక్క ఛాన్సే. వర్గీకరణ, సూపర్ 6 హామీలు అమలులో జాప్యం వల్ల, చంద్రబాబు చెడ్డీ ఊడిపోతావుంది. ప్రజలు ప్రత్యామ్నాయం వైపు దారిన పోయే వాళ్లు కూడా మమ్మల్ని (కాంగ్రెస్ వాళ్లను) పిలిచి మీ పార్టీనే బాగుందని అంటున్నారు. ఒకప్పుడు తూ... అన్నవాళ్లే , ఇప్పుడు రండి అని అంటున్నారు. కానీ మా కాంగ్రెస్ వాళ్లు గ్రౌండుకెళ్లడం లేదు. తిరగడంలేదు హైదరాబాదులో ఉంటున్నారు.

# ట్రంప్ పాలన...

- ఇమ్మిగ్రేషన్ అంశాలపై రోజుకో మతలబు!
- అమెరికాలో భారతీయులకు భవిష్యత్ గడ్డుకాలమేనా?

వాషింగ్టన్: సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీ నుంచి యుఎస్ హౌస్ కమిటీకి కొన్ని ప్రతిపాదనలు అందాయి. సాధారణంగా వలసవచ్చే విద్యార్థుల కోసం అమెరికా ఎఫ్ 1, ఎం1 వీసాలను ఇస్తుంది. ఎఫ్1 అంటే అక్కడ ఫుల్ టైమ్ అకడమిక్ కోర్సుల్లో చేరేవాళ్ల కోసం. ఎం1 అంటే నాన్ అకడమిక్ కోర్సుల కోసం వెళ్లేవాళ్ల కోసం. వీసా ఇచ్చే సమయంలోనే ఆ విద్యార్థి ఇంటెన్షన్ ఏంటో చెప్పాల్సి ఉంటుంది. ఇంకా గట్టిగా చెప్పాలంటే చదువు పూర్తవ్వగానే తిరిగి స్వదేశానికి వెళ్లిపోతానని అఫిడవిట్ కూడా ఇవ్వాల్సి ఉంటుందన్నట మాట. లేదంటే అమెరికా చట్టాలు వాటి పని అవి చేసుకుపోతాయి. అమెరికా వెళ్లేది హెచ్ 1బి వీసాలపైనే. అంటే అమెరికా సంస్థలు.. విదేశాల నుంచి మ్యాన్ పవర్ని



తెప్పించుకుంటాయి. అక్కడ పనిచేసేందుకు అవకాశం కల్పిస్తాయి. అలా వెళ్లిన వాళ్లు కూడా తర్వాత భాగస్వామిని, పిల్లల్ని డిపెండెంట్ వీసాపై అమెరికాకు రప్పించుకుని.. మెల్లిగా అక్కడే సెటిల్ అయిపోతారు. కొన్నాళ్లకు గ్రీన్‌కార్డ్‌కి అప్లై చేస్తారు. ఇప్పుడు ఈ ప్రక్రియపైనా ప్రక్షాళన కొనసాగే ఛాన్స్ కనిపిస్తోంది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తుల్లోనూ స్క్రూటినీ చేయనున్నట్టు తెలుస్తోంది.

తాజా ప్రతిపాదనల ప్రకారం.. హెచ్ 1బి వీసా భారీ వేతనాలు ఉన్నవాళ్లకు మాత్రమే ఇవ్వాలి. అది కూడా ఏడాదికి 75వేలకు మాత్రమే పర్మిట్ చేయాలి. పైగా.. హెచ్ 1బి వీసాలకు పరిమితం కేవలం రెండేళ్లే ఉండాలి. మహా అయితే మరో రెండేళ్లు ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలి. అంతేగానీ.. ఆటోమెటిక్ రెన్యువల్ దాకా అనుమతి ఇచ్చి, గ్రీన్‌కార్డ్‌కి అప్లై చేసుకునేంత స్థాయిలో హెచ్ 1బి వీసాను ఒప్పుకోకూడదన్న ప్రతిపాదనలు ట్రంప్ ప్రభుత్వం ముందున్నాయి.

ట్రంప్ ముందున్న ప్రతిపాదనలన్నీ అమలైతే అమెరికా పరిస్థితి ఫ్యూచర్లో ఎలా ఉంటుందోగానీ.. ప్రస్తుతానికి మాత్రం భారతీయులకు గడ్డుకాలమే అమెరికా వెళ్లాలి, సంపాదించాలి, సెటిల్ అవ్వాలి అనుకునేవాళ్లకు కష్టకాలమే.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025 ||

## 'దర్శి'లో అక్రమ రౌడీషీట్‌లు ఎత్తివేత

**దర్శి, మహానాడు:** దర్శి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అమాయక ప్రజానీకంపై పెట్టిన బైండోవర్, రౌడీ షీట్లు ను రాజకీయాలకతీతంగా శుక్రవారం ఎత్తివేశారు. దాదాపు 45 మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారిపై ఉన్న కేసులను తొలగించినట్టు పోలీస్ శాఖ ప్రకటించింది.

దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, హోం మంత్రి అనిత, జిల్లా మంత్రి డోలాబాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎస్పీ దామోదర్, కలెక్టర్ ల దృష్టికి పలువుమార్లు ఈ కేసుల విషయాన్ని తీసుకువెళ్ళినట్టు బాధితులు మీడియాకు చెప్పారు. ఆ విన్నపం ఫలితమే నేడు కేసుల ఎత్తివేత అని వారు తెలిపారు. ఇందుకు కృషి చేసిన వారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వి.సి. రెడ్డి, పసుపులేటి దత్తాత్రియా, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న), నియోజకవర్గ టీడీపి అధ్యక్షుడు యస్. వి. రామయ్య టిడిపి నాయకులు, సానే సుబ్బయ్య, కర్నా శ్రీను, ఊరిబింది మధు బ్రదర్స్, అనంత బాల నరసింహారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## ఇన్సూరెన్స్ లేకపోతే నో పెట్రోల్, డీజిల్, ఫాస్టాగ్!

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి చేసింది. బీమా లేకపోతే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయలేరు. ఫాస్టాగ్ కోసం కూడా ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు




చూపించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం బీమా లేకుండా వాహనం నడుపుతూ మొదటిసారి పట్టుబడితే రూ.2,000 జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష, రెండోసారి పట్టుబడితే రూ.4,000 వరకు జరిమానా ఉంటుంది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన దేశ్ పాండే ఫౌండేషన్ సభ్యులు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు ,సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గురురాజ్ దేశ్ పాండే ,జయ శ్రీ దేశ్ పాండే,రాజు రెడ్డి, జీ.అనిల్.



## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు : కూటమి నేతలు

**గుంటూరు, మహానాడు:** కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని బీజేపీ, జనసేన కూటమి బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గుంటూరు బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. గుంటూరు కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విచ్చేసి, మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎప్పుడూ మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. ఏపీలో 77సం.ల స్వాతంత్రం అనంతరం ప్రజలు ఇచ్చిన తీర్పు మరచిపోలేనిది. గత వైసీపీ పరిపాలనలో అయిదేళ్ళుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో కూటమి ఆధ్వర్యంలో భారీ మెజారిటీతో విజయం సాధించిందని తెలిపారు.

చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్టీలు బీజేపీ, టీడీపీ, జనసేన సమైక్యతతో కలిసి పనిచేసి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామో అలాగే ఇప్పుడు కూడా ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో కలిసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి అఖండ మెజార్టీ తెచ్చే విధంగా వారి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే ఆంధ్రాకు ఎక్కువ శాతం నిధులు వస్తున్నాయని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. బీజేపీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ కూటమి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ విజయాన్ని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ నిరంతర ప్రజసేవాలో పాల్గొనాలని బీజేపీ కూటమి ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తూరి వెంకట సుబ్బారావు, ఈదర శ్రీనివాసరెడ్డి, భీమినేని చంద్రశేఖర్, గాజుల వెంకయ్య నాయుడు, కొక్కెర శ్రీనివాసయాదవ్, శనక్కాయల ఉమాశంకర్, నేరళ్ళ మాధవరావు, పాలపాటి రవికుమార్, చరక కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, అసెంబ్లీ కన్వీనర్స్, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలే

**కేసీఆర్ ఫాం హౌస్ కలలు మానుకోవాలి**

**టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాం హౌస్‌లో కూర్చొని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో కేసీఆర్ అభ్యర్థుల కోసం ఇటువంటి ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజలు ఫాం హౌస్ పాలన... గడీల పాలన కోరుకోవడం లేదు. ప్రజా పాలన,ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించలేని ప్రగతిని కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించడంతో ఆయన దిక్కుతోచక మాట్లాడుతున్నారు.ఆయన వాస్తవ పరిస్థితులకు భిన్నంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కూరుకుపోయిన కేసీఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ స్కాం ఆరోపణలు రావడంతో ఆయన ఆ అంశాన్ని పక్కదారి పట్టించేలా మాట్లాడుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గద్దెదింపినా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కకపోయినా గుణపాఠం నేర్వని కేసీఆర్ ఫాం హౌస్‌లో పగటి కలలు కంటున్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష నేతగా విఫలమైన కేసీఆర్, కాంగ్రెస్ విఫలమైందని వ్యాఖ్యానిం చడం హాస్యాస్పదం.




కాంగ్రెస్ ఏడాది పాలనలో 50 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయడం ఆయనకు కనిపించడం లేదా?

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌ది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో రేషన్ కార్డుల కోసం నిరుపేదలు ఎదురుచూస్తే పట్టించుకోని కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షల వరకు రేషన్ కార్డులు ఇస్తుంటే తట్టుకోలేకపోతున్నారు.

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధితో బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడడంతో, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అభ్యర్థులే కరువైన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌పై అవాకులు చెవాకులు పలుకుతున్నారు.

## తుస్సుమన్న "ప్రసన్న" విప్ అస్త్రం!

- కండువా మార్చేసిన బుచ్చి పదో వార్డు వైసీపీ కౌన్సిలర్ మల్లారెడ్డి
- టీడీపీ నేతల టచ్లో మరో ముగ్గురు కౌన్సిలర్లు
- ప్రసన్న నియంతృత్వ ధోరణికి నిరసన
- నిరాశ, నిస్పృహలో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం
- వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న బుచ్చి వైసీపీ సీనియర్లు



**బుచ్చిరెడ్డి పాళెం, మహానాడు:** బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఎన్నిక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి పరాభవాన్ని మిగల్చనుంది. విప్ జారీ చేసి వైస్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలని ప్రసన్న కన్న కలలు భగ్నమయ్యాయి. బుచ్చి పట్టణ వైసీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి జై కొడుతూ సైకిల్ ఎక్కేస్తున్నారు. బుచ్చి నగర పంచాయతీలో జరగనున్న వైస్ చైర్మన్ ఉప ఎన్నికలో నిన్నటి దాకా అభ్యర్థిని బరిలో దింపుతానని ప్రగల్భాలు పలికిన ప్రసన్న ఇప్పుడు అంతర్మథనంలో పడ్డారు. వైసీపీ కౌన్సిలర్ల వలసలు చూశాక నిన్నటి దాకా విప్ జారీపై హడావుడి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం డీలా పడి పోయింది.

వైసీపీ సీనియర్ నాయకులు ఇప్పగుంట మల్లారెడ్డి నేతృత్వంలో పదో వార్డు కౌన్సిలర్ బెళుం మల్లారెడ్డి తో పాటు బుచ్చి మండల వైసీపీ కన్వీనర్ టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కంఠం నరసింహులు, ఆకే రవి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ తాము టీడీపీ బాట పట్టామన్నారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## లక్షలాది మంది సొంతింటి కల నెరవేరుతోంది..

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది మంది



సొంతింటి కల నెరవేరుతోంది.. మూడు కోట్ల పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం.. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి.. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ఇంకా, రాష్ట్రపతి ఏమన్నారంటే...

దేశ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరాలి.. త్వరలోనే భారత్.. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది.. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మధ్యతరగతివారే.. వాళ్ల కోసం 8వ పేకమిషన్‌ను ఏర్పాటు చేశాం.

మూడు లక్షల మంది మహిళలను లక్‌పతి దీదీలుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.. డ్రోన్ దీదీ స్కీమ్.. మహిళలకు ఉపయోగపడుతోంది.. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం.. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మారుస్తాం.. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం.. సైబర్ క్రైమ్‌లను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో మన క్రీడాకారులు దూసుకుపోతున్నారు.. మహాకుంభమేళాలో కోట్లాది మంది పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇదిలావుండగా, మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన భక్తులకు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఆమె ఘన నివాళి అర్పించారు.






భారత గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనవడు చిరంజీవి విష్ణు, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాత్వికల వివాహ మహోత్సవానికి ముందు జరిగిన ఆశీర్వచన వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేసిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా.. వేడుకలో పాల్గొన్న రఘురామకృష్ణంరాజు, అయ్యన్నపాత్రుడు

## యూనిఫామ్ వదిలిపెట్టడం బాధగా ఉంది..

- పదవీ విరమణలో డిజిపి ద్వారక తిరుమలరావు ఆవేదన

**మంగళగిరి, మహానాడు:**

ఇక్కడి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండ్లో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవి విరమణ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన



ఫేర్ వెల్ పరేడ్ లో నూతన డిజిపి హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ తన చిన్ననాటి విషయాలని జ్ఞాపకం చేసుకున్నారు. తన ట్రైనింగ్ లో తనకి ప్రోత్సాహాన్ని ఇచ్చిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజును మర్చిపోలేను అన్నారు. నాకు ప్రతి విషయంలో నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించిన నా భార్యకు కృతజ్ఞతలు. నాతో పాటు పని చేసిన సిబ్బందికి అందరికీ హృదయ పూర్వక శుభాభినందనలు తెలిపారు. 35 ఏళ్ళు యూనిఫామ్ వేసుకొని ఈరోజు వదిలిపెట్టడం బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ఐ జి పి రాజకుమారి, పలువురు ఎస్పీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు... విజేతలే!

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**

విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు పరికరాల ఎంపిక ప్రక్రియ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా సింఘాల్ వరకూ ఇలా విభిన్న ప్రతిభావంతులైన వారంతా విజేతలుగా నిలిచారని తెలిపారు.

ఈనెల 27 నుండి 31 వరకు అలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం... అందులో భాగంగా దర్శిలో శుక్రవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని లక్ష్మి తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ గొట్టిపాటి లక్ష్మి కోరిన విధంగా త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి తోటి వ్యక్తిగా ఎల్లప్పుడూ మీ వెంట ఉండి కృషి చేస్తానని మన కూటమి ప్రభుత్వం అందరి అభ్యున్నతికి పాటుపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధికారి ఏడీ అర్చన, దర్శి మండల ఎంపీడీవో, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

కురిచేడు మండలంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం జరిగిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల



లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడారు. శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారని తెలిపారు.

07

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, ఫిబ్రవరి 2025 ||

## ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు!

**మొదటి పేజీ తరువాయి..**

ఉండొద్దు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలి. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలి. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలి. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుంది. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుంది. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలి. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నాం.

రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చాం. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ. ఏడు లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయి.

త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది.

మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలి. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు తెలిపారు.



## జనాలను అరిగోస పెడుతున్నరు!

**మొదటి పేజీ తరువాయి..**

వచ్చిందని, ఆ వచ్చిన తెలంగాణను పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి అన్ని రంగాలను అభివృద్ధి చేసి ఒక గాడిలో పెట్టిందని గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ హయాంలో దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపితే ... కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల పాలనలో తెలంగాణను నాశనం చేస్తూ, ప్రజలను అరిగోస పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ వచ్చిన ఆరేడు నెలల్లోనే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజలకు 24 గంటల కరెంటు సరఫరా చేసిందని , పెద్ద పెద్ద సిపాయిల్లాగా భావించే కాంగ్రెస్ వాళ్ళు గతంలో ఆ పని ఎందుకు చేయలేకపోయారని కేసీఆర్ ప్రశ్నించారు .

"ప్రాజెక్టుల ద్వారా సాగు నీళ్లు , మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగు నీళ్లు ఇచ్చుకున్నం . నీటి తీరువా రద్దు చేసినం . చెరువులు బాగు చేసినం, మల్లన్న సాగర్ వంటి ఎన్నో రిజర్వాయర్లు నిర్మించుకున్నం . రైతు బీమా వంటి పథకం పెట్టి ఒక గుంట భూమి రైతు చనిపోయినా అతని కుటుంబాన్ని ఆదుకున్నం. గొర్రెల కాపరులకు గొర్లు పంపిణీ చేసినం. కరోనా వంటి సమయంలో కూడా రూపాయి ఆదాయం లేకపోయినా రైతు బంధు ఆపకుండా ఇచ్చినం . రైతుల కోసమే నాలుగైదు మంచి పథకాలు పెట్టి ఆదుకున్నం. తెలంగాణలో ఉన్న వాళ్ళందరూ మనోళ్లే అని అనేక సంక్షేమ పథకాలతో కంటికి రెప్పలా చూసుకున్నం.

ఇప్పుడు అన్నీ పోయినయి. కాంగ్రెస్ పాలనలో మళ్ళీ మొదటికి వచ్చింది. వాళ్ళు ఇప్పుడు అన్ని రంగాలను నాశనం చేస్తున్నరు . " అని బి.ఆర్.ఎస్ అధినేత ఆవేదన వ్యక్తం చేశారు.

బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి ఏటా పదిహేను వేల కోట్ల ఆదాయం పెరిగేది. ఇప్పుడు పదమూడు వేల కోట్ల ఆదాయం తగ్గిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్ ) నివేదిక వెల్లడించింది . ఇంకా కొంత కాలం గడిస్తే రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని ఆర్థిక నిపుణులు తెలియజేస్తున్నరు . రిటైర్ మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా సరిగా ఇస్తలేరు " అని బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.

"అన్ని వర్గాల పేద పిల్లల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తే వాటి నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది . ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెడుతున్నరు . కాంగ్రెస్ పార్టీ ముస్లిం ల ఓట్లు వేయించుకుంది కానీ వాళ్ళ బాగోగులను గుర్తించలేదు . ఇమామ్ లు మౌజం లకు కనీసం వేతనాలు ఇవ్వాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ వాళ్లకు రాలేదు. మళ్ళీ పాత కాంగ్రెస్ మొపైంది . కరెంటు కోతలు మోపైనయి . మంచి నీళ్లు వస్తలే . ఇట్లనే ఉంటదా రాజ్యం " అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు .

గోదావరి నుంచి నీళ్లు తెచ్చుకున్నం , మంచి నీళ్లు తెచ్చుకున్నం . జహీరాబాద్ నియోజక వర్గంలో సంగమేశ్వర , బసవేశ్వర లిఫ్టులను బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ఆపి రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నది ... రైతులకు నష్టం జరుగుతుంటే ఆ జిల్లా మంత్రి ఏం చేస్తున్నడని ప్రశ్నించారు. రైతులను భారీ స్థాయిలో సమీకరించి ఉద్యమం చేపట్టాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావుకు కేసీఆర్ సూచించారు .

"తెలంగాణ సాధించిందే గులాబీ జెండా . ప్రభుత్వంలో ఉండి దేశంలో ఎవరూ చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం . ఇక ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించేది లేదు . ఇటీవల కాంగ్రెస్ పార్టీ వాళ్ళే సర్వే చేస్తే పోలింగ్ లో 75 శాతం మంది బి ఆర్ ఎస్ పాలనే బాగుందని అన్నరు . తెలంగాణ శక్తి ఏందో చూపెట్టడానికి ఫిబ్రవరి నెలలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనను సమీక్షిస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . అందరూ కేసీఆర్ నే యాది చేస్తున్నారని మైనార్టీ సోదరులు కూడా చెబుతున్నారు.

కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోతున్నయి . బి ఆర్ ఎస్ హయాంలో మారుమూల ప్రాంతంలో కూడా ఎకరానికి 40-50 లక్షలు విలువ ఉండే . ఇట్లనే వదిలేస్తే ఇంకా ఆగం చేస్తరు . వీళ్ళ మెడలు వంచాల్సిందే . ప్రజా పోరాటాల్లో నేను కూడా పాల్గొంటా " అని కేసీఆర్ పేర్కొన్నారు .

జహీరాబాద్ నుండి 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వచ్చిన పార్టీ నాయకులు , అభిమానులు పాదయాత్ర చేసి ఎర్రవెల్లి కి వచ్చారంటే.. బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణలో ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు . ఇలాంటి బిడ్డలే తెలంగాణ జాతిరత్నాలు . బి ఆర్ ఎస్ కు పట్టుగొమ్మలు . మీ కష్టం వృధాపోదు . మళ్ళీ తెలంగాణలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే. బిఆర్ఎస్ విజయం కేవలం పార్టీ విజయం కాదు. బిఆర్ఎస్ విజయం తెలంగాణ రైతుల విజయం. తెలంగాణ పేద ప్రజల విజయం " అని బి ఆర్ ఎస్ అధినేత పేర్కొన్నారు .

ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వహించిన మాజీ సర్పంచులు పరమేశ్వర్ పాటిల్ , బోయిని చంద్రయ్య , బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంగమేశ్వర్ నాయకులు ప్రశాంత్ , బోయిని శ్రీనివాస్ , ప్రదీప్ తదితరులు బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారిని శాలువాతో సత్కరించి కేతికి సంగమేశ్వర స్వామి ఆలయ ప్రసాదం అందజేశారు.

కేసీఆర్ సార్‌ను చూడాలని , వారిని కలవాలని , వారితో మాట్లాడాలని 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీ నాయకులు , అభిమానులు రావడం అభినందనీయమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాణిక్ రావు , సునీతా లక్ష్మారెడ్డి , చింతా ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు .

## బాబును పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదు?

- నాదీ బాధ్యత అని చెప్పి, ఇప్పుడు తప్పించుకుంటే ఎలా?
- సూపర్‌సిక్స్ అమలు చేయకపోతే కాలర్ పట్టుకోమన్నారు
- మరి ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలో లోకేష్ చెప్పాలి
- ఫీజులు, స్కాలర్‌షిప్స్ బకాయిలు రూ.3900 కోట్లు
- ఫిబ్రవరి 5వ తేదీలోగా ఆ బకాయిలన్నీ చెల్లించాలి
- హామీలు అమలు చేతకాక పోతే దిగిపొండి
- రూ.14 లక్షల కోట్ల అప్పులంటూ ఆరోపణ
- అయినా సూపర్‌సిక్స్ అమలు చేస్తామని ప్రకటన
- అలాంటప్పుడు హామీలు ఎందుకు అమలు చేయలేరు?
- చిత్తూరు జిల్లా నగరిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆర్‌కె రోజా



**నగరి:** ఎన్నికల ముందు ఎన్నెన్నో హామీలు గుప్పించి, ఆ తర్వాత ఏదీ అమలు చేయని సీఎం చంద్రబాబు.. బాబు షూరిటీ చీటింగ్ గ్యారెంటీగా మారారని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆక్షేపించారు. సూపర్‌సిక్స్ అమలు చేయకపోతే, కాలర్ పట్టుకోవాలన్న నారా లోకేష్, ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న ఆమె.. ఫీజులు, స్కాలర్‌షిప్ కింద ప్రభుత్వం రూ.3900 కోట్లు బకాయి పడిందని చెప్పారు. ఈనెల 5లోగా ఆ మొత్తం చెల్లించకపోతే, విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని నగరిలో మీడియాతో మాట్లాడిన రోజా వెల్లడించారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన చెందారు.

ఎన్నికల ముందు రాష్ట్ర అప్పులు రూ.14 లక్షల కోట్లు అంటూ దుష్ప్రచారం చేసిన చంద్రబాబు.. తాము అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ అమలు చేస్తామని ప్రకటించారు. కానీ రాష్ట్ర వాస్తవ అప్పులు రూ.4.6 లక్షల కోట్లు అని ప్రభుత్వమే తేల్చింది. మరి అలాంటప్పుడు సూపర్‌సిక్స్ ఎందుకు అమలు చేయడం లేదు? ఇది కచ్చితంగా సీఎం చంద్రబాబు అసమర్థతే. లోకేష్ కాలర్ పట్టుకుంటే తప్ప పథకాలు అమలు కావా?. ఇంత జరుగుతున్నా పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదు? అన్నింటికీ తన బాధ్యత అని చెప్పిన ఆయన, ఇప్పుడు తప్పించుకుంటే ఎలా?.

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫీజులు, స్కాలర్‌షిప్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారు. పెండింగ్‌లో పెట్టిన రూ.3,900 కోట్లు వెంటనే విడుదల చేయాలి. అందుకు ఫిబ్రవరి 5 డెడ్‌లైన్. ఆలోగా ప్రభుత్వం విద్యార్థుల ఫీజు, స్కాలర్‌షిప్ చెల్లించకపోతే, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం. విద్యార్థులకు అండగా నిలిచి పోరాడుతాం.

విద్యార్థుల ఫీజు (విద్యాదీవెన) కింద రూ.2800 కోట్లు, స్కాలర్‌షిప్ (వసతిదీవెన) కింద మరో రూ.1100 కోట్లు.. రెండూ కలిపి మొత్తం రూ.3900 కోట్లు ప్రభుత్వం బకాయి పడింది.

ఆదాయం పెరిగితేనే సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ఎన్నికల ముందు చంద్రబాబు ఎందుకు చెప్పలేదు? హామీల అమలుకు బాధ్యత తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎక్కడున్నారు. లోకేష్ కాలర్ పట్టుకుంటే తప్ప పథకాలు అమలు కావా? బటన్ నొక్కడం పెద్ద విషయమా.. మూలనున్న ముసలమ్మ కూడాబటన్ నొక్కుతుందని అవహేళనగా మాట్లాడిన చంద్రబాబు, అంత తేలికైన విషయమైతే ఇప్పుడెందుకు నొక్కలేకపోతున్నారు? హామీలు అమలు చేయడం చేతకాకపోతే ప్రజలకు క్షమాపణలు చెప్పి వెంటనే పదవులకు రాజీనామా చేసి దిగిపోవాలి.

ఇకనైనా ఎన్నికల్లో హామీ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం (అమ్మ ఒడి), నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ పథకాలు.. ఎప్పుడు, ఎవరు అమలు చేస్తారో.. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చెప్పాలి. హామీల అమలుపై చంద్రబాబుని ప్రశ్నించడానికి పవన్‌కళ్యాణ్‌కు ఏం అడ్డం వచ్చింది?

అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి, ఇప్పుడు నిస్సిగ్గుగా చేతులెత్తేసిన చంద్రబాబు, అర్థం లేని ఆరోపణలు, విమర్శలతో నిత్యం జగన్‌ని నిందిస్తున్నారు.

## ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు

- మహిళలకు నెలకు రూ.1500 ఇచ్చే ప్రణాళికలు
- సూపర్ సిక్స్ హామీలు తప్పక నెరవేరుస్తాం
- ప్రతి ఇంటికొక తెలుగుదేశం పార్టీ సభ్యుడు
- పొలిట్ బ్యూరో సమావేశం అనంతరం విలేఖరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి:** నాలుగున్నర గంటల పాటు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పొలిట్ బ్యూరో సమావేశంలో రాష్ట్ర పురోగతిపై చర్చించడం జరిగింది. చంద్రబాబు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశంలో అనేక అంశాలు చర్చించడం జరిగింది. అనేక పథకాలు, ససమస్యలపై చర్చ సాగింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అచంచలమైన విశ్వాసంతో, నమ్మకంతో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వానికి పట్టం కట్టారు. వారికి ధన్యవాదాలు.

ప్రజలు రాష్ట్రానికి మేలు చేస్తారనే నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని ఎంపిక చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు మాసాలు పూర్తయింది. గత ఐదు సంవత్సరాలు జరిగిన విధ్వంసాలు సరి చేసుకుంటూ పోతున్నాం. ఏడు మాసాలలో ఎవరు ఊహించని కార్యక్రమాలు చేపట్టాం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డులు ప్రకటించింది. ఈ అవార్డుల్లో నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ వచ్చింది. దీంతోపాటు మరికొంతమంది తెలుగు వారందరికీ చాలా మందికి అవార్డులు వచ్చాయి. వారందరికీ అభినందనలు.

జాతీయ అధ్యక్షులు వారు గంటన్నర సేపు టీడీపీ మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని చదివి చర్చించారు. రాష్ట్రంలో ఇంత వరకు చేసిన అభివృద్ధి గురించి చర్చించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ఇంకా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. కాగా చంద్రబాబు అధికారం చేపట్టగానే రూ.3000 ఉన్న పెన్షన్ ని రూ. 4000కు పెంచారు. వికలాంగులకు రూ. 6 వేలు ఇస్తున్నాం. శాశ్వత రోగులకు రూ. 15 వేలు ఇస్తున్నాం. 1వ తేదినే తెల్లవారగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నాం. దేశంలో ఎక్కడా కూడా లేనివిధంగా పెన్షన్ ఇస్తున్నాం. సంవత్సరానికి రూ.32 వేల కోట్లు పెన్షన్ రూపేణ ఇస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడమేకాక, ఇంకా అధికంగా అన్నా క్యాంటిన్లను ప్రారంభించాం.

భవిష్యత్తులో ప్రతి ఊరిలో ఒక అన్న క్యాంటిన్లను పెట్టాలనే ఆలోచనతో ఉన్నాం. ఎన్నికలకు ముందు టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సూపర్ 6 పథకాలను అమలు చేస్తున్నాం. ఈ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఏడాదికి మూడు సిలండర్లు ఉచితంగా అందిస్తున్నాం. టీడీపీ కేంద్ర కార్యాలయానికి పుంఖాను పుంఖానులుగా వినతులు రావడంతో ఇబ్బందికరంగా ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి శనివారం ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ ను పెట్టదలచుకున్నాం.

స్థానికులు వారి వారి ఎమ్మెల్యేల ద్వారా తమ సమస్యలను విన్నవించుకొని పరిష్కరించుటకు ప్రయత్నిస్తాం. పార్టీకి వెన్నెముక అయిన బలహీనవర్గాలను కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది. గతంలో వారికి ఉన్న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను గత ప్రభుత్వం తగ్గించేసింది. మళ్లీ లీగల్ గా ఫైట్ చేసి కేంద్రంతో మాట్లాడి మళ్లీ బీసీ రిజర్వేషన్లను పెంచుతాం. అవసరం అయితే కోర్టుకు వెళ్లయినా సాధిస్తాం. మళ్లీ చిత్తశుద్ధితో, అంకిత భావంతో పాత రిజర్వేషన్లు ప్రవేశపెట్టడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుంది.



అమరావతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఈ రాష్ట్రానికి ఇచ్చింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తరలిపోకుండా కాపాడి ఆ స్టీల్ ప్లాంట్ కు నిధులు ఇచ్చి ఆదుకుంది. ఈ ప్లాంట్ కాపాడినందుకు ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా అభినందించాల్సివుంది. అందరు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఎవరు సాధించలేని దాన్ని చంద్రబాబు నాయుడు సాధించారు. ఉత్తరాంధ్రకి మరిన్ని పరిశ్రమలు రానున్నాయి. ఆంధ్రుల హక్కు అయిన స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకుంటున్నందుకు అందరికి సంతోషంగా ఉంది. త్వరలో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకొస్తున్నాం. 5000 కోట్లతో రోడ్లు వేస్తున్నాం.

గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వైసిపి ప్రభుత్వం వచ్చి నాశనం చేసింది. కేంద్రం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకోలేకపోయింది.

ఐదు సంవత్సరాలలో ఒక్క పైసా తేలేదు. అరకొరగా వచ్చిన నిధులను డైవర్ట్ చేసింది. కూటమి ప్రభుత్వం మళ్లీ స్ట్రీమిలైజ్ చేస్తోంది. కేంద్రం నుండి వచ్చేవి ఒకటి కూడా మిస్ చేయకుండా అన్ని విధాలా ఈ రాష్ట్రానికి మంచి జరగడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నాం. చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్రఅభివృద్ధి జరిగే పథకాలను ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.

ఎమ్మెల్యేలతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులతో నేరుగా మాట్లాడితే ఇంకా రియాల్టీ వస్తుందని చంద్రబాబు ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రాన్ని నూతన పథకాలతో ముందుగా తీసుకెళ్తున్నాం. ఏదేమైనా పొలిట్ బ్యూరో సమావేశం ఒక మంచి సార్థకత చేకూరే సమావేశం. ఈ సమావేశానికి ఊహించిన విధంగా మంచి రిజల్ట్ వచ్చింది.

చంద్రబాబు సుదీర్ఘంగా మేనిఫెస్టో చదివారు. అందులో అనేక శాతం హామీలు పూర్తి చేశాం. సూపర్ సిక్స్ హామీలు తప్పక నెరవేరుస్తాం. మహిళలకు నెలకు రూ.1500 ఇచ్చే ప్రణాళికలు తయారౌతున్నాయి. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు ప్రారంభించనున్నాం.

మిగతావి కూడా అంచలంచలుగా నెరవేరుస్తాం. వైసీపీ ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, మద్దతుదారులకు చాలా ఇబ్బంది పెట్టింది. వారిపై అనేక కేసులు బనాయించి జైళ్లపాలు చేసింది. తప్పు చేసిన అధికారులకు శిక్షలుంటాయి. అనవసరంగా పెట్టిన కేసులు మాఫీ అయ్యేలా కృషి చేద్దాం. గత టీడీపీ హయాంలో రైతులకు ఇచ్చే డ్రిప్, ఇరిగేషన్ స్ప్రింకర్లు, వ్యవసాయానికి పనికొచ్చే పనిముట్లు వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదు.

మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి వెళ్లే పడవలు ఇవ్వలేదు. కోత కొడవళ్లు సైతం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలన్నింటిని అమలుపరుస్తుంది. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనిపించుకుంటుంది. ఇంకా ప్రజలు ఆశించే విధంగా, ప్రజలు కోరుకునే విధంగా ఇవన్నీ చేస్తూ ముందుకెళ్తాం. మొత్తానికి పొలిట్ బ్యూరో సమావేశంలో మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... పొలిట్ బ్యూరో సమావేశంలో సుమారు నాలుగున్నర గంటల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేనిఫెస్టో చదవడం, చదివించడం జరిగింది. ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం పై చర్చ జరిగింది. మేనిఫెస్టో అమలు మీద కూడా కూలంకషంగా చర్చించడం జరిగింది. టీడీపీ సభ్యత్వాలు విజయవంతంగా జరిగాయి. ఊహించని విధంగా మెంబర్షిప్‌లు జరిగాయి. టీడీపీపై ప్రజలకు ఉన్న నమ్మకంతోటే ఎన్నికల్లో గెలగలిగాం.

ఏపీలో సుమారు రాష్ట్రంతోపాటు అలాగే తెలంగాణలో, అండమాన్ లో మొత్తంగా మూడు ప్రాంతాల్లో కోటి రెండు లక్షల 17 మెంబర్షిప్ పూర్తి చేసుకున్నాం. ఫస్ట్ టైం కోటి మెంబర్షిప్ చేసుకోవడం జరిగింది. దీంతో మేము ఒక స్ట్రక్చర్ వేసుకున్నాం. దాని ప్రకారం ముందుకెళతాం.

క్లష్టర్, యూనిట్ బూత్ ఇలా విభజించుకుంటూ పోతాం. దీంతో కింది స్థాయి నుంచి పార్టీ బలపడడానికి అవకాశం ఉంది. ప్రతి ఇంటికొక తెలుగుదేశం పార్టీ సభ్యుడు ఉండేలా చూడాలని నిర్ణయించుకున్నాం. కుటుంబ సాధికారత సాధించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.

## పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా!

- అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం
- కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు
- సరిగ్గా నిలబడటం నేర్చుకో
- అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు
- మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం
- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్







**హైదరాబాద్, మహానాడు:**

అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కెసిఆర్ ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు జోలి చెప్పుడు కాదు. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు. ఆయన గంభీరంగా చూస్తున్నడట ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కెసిఆర్. మా ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.

మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే, సరిగ్గా నిలబడటం నేర్చుకో. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి. కేసీఆర్.. ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం. పొంకనాలు కొట్టుడు కాదు. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం. ఫాం హౌస్ లో ఉన్న కెసిఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది. కెసిఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు. కేసీఆర్ ..మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతే, ఫామ్ హౌస్‌లోనే పడుకో.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, ఫిబ్రవరి 2025 ‖






# ‘తండేల్’ గొప్ప విజయాన్ని సాధించాలి : కోలీవుడ్ స్టార్ కార్తి

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం ‘తండేల్’. ‘కార్తికేయ-2’ లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్‌ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేస్తుంది. తాజాగా ఈ మూవీ తమిళ ట్రైలర్‌ను చెన్నైలో విడుదల చేశారు. కోలీవుడ్ స్టార్ కార్తి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్, డైరెక్టర్ వెంకట్ ప్రభు సహా చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని తమిళంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సందర్భంగా... కోలీవుడ్ స్టార్ కార్తి మాట్లాడుతూ ... “నాకు టాలీవుడ్‌లో చాలా గొప్ప ప్రేమ దొరికింది. తండేల్ మూవీ 2018లో జరిగిన రియల్ స్టోరీ అని తెలిసి ఆశ్చర్యపోయాను. మన జాలర్లు పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడి వారికి దొరికిపోవటం, అక్కడి నుంచి తప్పించుకని రావటం.. ఇదంతా చక్కటి ప్రేమ కథగా తెరకెక్కించారు. 20 మంది దగ్గర రైట్స్ తీసుకుని, మూడేళ్లు స్క్రిప్ట్ తయారు చేసి, ఏడాదిన్నర పాటు షూటింగ్ చేశారంటే ఆ సినిమా అంటే వాళ్లకెంత ఇష్టమో అర్థం చేసుకోవచ్చు. చందు మొండేటి కెరీర్‌లో చాలా హిట్ మూవీస్ చేశారు. అదే కోవలో ఈ సినిమాను ఎంతగానో నమ్మి ఈ సినిమా కోసం అద్భుతమైన సినిమాగా చేశారు. అల్లు అరవింద్‌చాలా ఏళ్లుగా నిర్మాతగా కొనసాగుతున్నారంటే మామూలు విషయం కాదు.. కేవలం బిజినెస్ మాత్రమే కాదు, ప్యాషన్ కూడా ఉండాలి. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకోవాలి. తండేల్ చాలా పెద్ద సక్సెస్‌ను సాధించాలి. కరుణాకరన్ తెలుగులోనూ గొప్ప పేరు తెచ్చుకోవాలి. తనపై ఎలాంటి ఎఫెక్ట్ చూపించకుండా ఒక్కో మెట్టు ఎక్కుతున్నారు. తండేల్ కోసం ఎంతో కష్టపడ్డారు. ఫిబ్రవరి 7న రిలీజ్ అవుతోన్న సినిమా తమిళంలో పెద్ద హిట్ అవుతుంది. సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్న డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రభుకి అభినందనలు” అన్నారు.



# న్యూ లుక్‌లో ఎన్టీఆర్

ఎన్టీఆర్ ఎక్కడ కనిపించినా స్టైల్, అటిట్యూడ్ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిందే. లేటెస్ట్ గా తారక్, భార్య లక్ష్మీ ప్రణతితో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు. ఎంతో క్యాజువల్ లుక్‌లో కనిపించిన ఎన్టీఆర్, తన లుక్‌తో అభిమానులను ఫిదా చేశాడు. వైట్ టీ-షర్ట్, బ్లాక్ ట్రౌజర్స్, స్టైలిష్ కళ్లజోడు ధరించిన ఎన్టీఆర్, ఎయిర్‌పోర్ట్ లుక్‌లో అదరగొట్టాడు. మరోవైపు, లక్ష్మీ ప్రణతి డెనిమ్ జాకెట్, క్రీమ్ కలర్ ప్యాంట్, స్నీకర్స్‌తో క్యాజువల్ స్టైల్‌ను మెయింటైన్ చేశారు. ఈ క్యూట్ కపుల్ లుక్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఎయిర్‌పోర్ట్ లుక్‌లోనూ ఎన్టీఆర్‌కు ఉన్న మాస్ అటిట్యూడ్ స్పష్టంగా కనిపించింది. ఎక్కడున్నా తన స్టైల్‌ను మిస్ అవ్వకుండా కంటిన్యూ చేసే ఎన్టీఆర్, ఈసారి కూడా అదే స్టాండర్డ్‌ను నిలబెట్టుకున్నాడు. రఫ్ అండ్ టఫ్ లుక్‌తో, డీప్ బ్లాక్ షేడ్స్‌తో ఎన్టీఆర్ కనిపించడంతో ఫ్యాన్స్ తెగ ఎగ్జైట్ అవుతున్నారు. చాలా రోజుల తర్వాత ఎన్టీఆర్ భార్యతో కలిసి పబ్లిక్‌లో దర్శనమిచ్చారు, అందుకే ఈ ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్31 ఇప్పటికే భారీ అంచనాలతో రెడీ అవుతోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కబోయే ఈ సినిమా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానుంది. ఇక బాలీవుడ్ బిగ్ మూవీ వార్ 2 లోనూ ఎన్టీఆర్ నటించబోతుండటం విశేషం. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబో ఎలా ఉండబోతుందో తెలుసుకోవడానికి ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది దేవర 1 తో కమర్షియల్ గా మంచి సక్సెస్ అందుకున్న తారక్, వరుసగా తన తర్వాతి సినిమాల కోసం ప్రిపేర్ అవుతున్నాడు. లుక్ పరంగా కూడా ఎన్టీఆర్ ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ, ప్రతి సినిమాకు ఒక కొత్త స్టైల్ ను తీసుకువస్తున్నాడు. ఎయిర్‌పోర్ట్ లుక్ చూస్తుంటే ఎన్టీఆర్ మరో మాస్ ఎంటర్‌టైనర్‌కు సిద్ధమవుతున్నాడనే సంకేతాలు వస్తున్నాయి.

# ‘రాక్షస’ వన్ మిలియన్ వ్యూస్




కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం లిరాక్షసలి. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. ఎంవీఆర్ కృష్ణ లిరాక్షసలి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ వన్ మిలియన్ వ్యూస్ తో దూసుకెళ్తున్న సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ..” ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్ కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది అని చెప్పారు.

# అలా చెపితే సాయిపల్లవి వినదట?

లేడీపవర్‌స్టార్ సాయిపల్లవి ఏదైనా సినిమాలో నటిస్తే ఆ సినిమాకే బ్రాండ్ లాంటిది. ఆమెకు ఉండే క్రేజ్ అలాంటిది మరి. కేవలం సినిమాలో ఆమె ఉంది అన్న పేరుతోనే మార్కెట్ అయిపోతుంది. అంత ఫేమస్ నటి. అంతేకాక పాన్ ఇండియా స్థాయిలో ఈమెకు గుర్తింపు కూడా ఉంది. ఇప్పటివరకూ పాన్ ఇండియాలో సినిమాలు చేయకపోయినా? కేవలం తన నేచురల్ పెర్ఫార్మెన్స్ తోనే అంతటి ఖ్యాతి సంపాదించింది. అందుకే బాలీవుడ్ పిలిచి మరీ రామాయణంలో సీతను చేసింది. నితీష్ తీవారి తెరకెక్కిస్తోన్న -రామాయణం - లో సీత పాత్రలో పల్లవి నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ అయి హిట్ అయితే? సాయి పల్లవి రేంజ్ అంతకంతకు మారిపోతుంది. మరి ఈ అందమైన పల్లవి అలియాస్ సీతమ్మను ఏ డైరెక్టర్ అయినా తమ సినిమాలో హీరోయిన్ పాత్రకు ఒప్పించడం అన్నది అతడికి పెద్ద సవాల్ అని అంటున్నాడు చందు మొండేటి. ప్రస్తుతం చందు తెరకెక్కిస్తోన్న - తండేల్ - చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సాయి పల్లవి తొలి పాన్ ఇండియా రిలీజ్. ఇందులో సత్య అలియాస్ బుజ్జి తల్లి పాత్రలో నటిస్తోంది. ఈ పాత్రకు పల్లవిని ఒప్పించడానికి మూడు చెరువుల నీళ్లు తాగాల్సి వచ్చిందన్నాడు. సాయి పల్లవి ఏ డైరెక్టర్ అయినా కథ, పాత్ర చెబుతానంటే వినదట. తన పాత్ర..స్టోరీ మొత్తం రాసి ఇవ్వమని చెబుతుందట. తాను చదువు కుని నచ్చితే ఒకే చెబుతుంది లేకపోతే లేదట. అయితే - తండేల్ - విషయంలో చందు నేరుగా ఆమెని కలిసి నేరేట్ చేయాలనుకున్నాడుట.

తాను ఇవ్వాలనుకున్న ఎలివేషన్ రాత పూర్వకంగా ఇవ్వలేను అన్న అపనమ్మకంతో? ఉన్నాడుట. అదే సమయంలో చిత్ర నిర్మాత అల్లు అరవింద్ వద్ద తన పరిస్థితి చెప్పి సాయి పల్లవిని స్టోరీ వినడానికి ఒప్పించారుట. అరవింద్ చెప్పారు కాబట్టి పల్లవి వినడానికి కన్విన్స్ అయిందిట. అలా చందు ..సాయి పల్లవికి స్టోరీ నేరేట్ చేసాడు. కానీ వినే ప్రోసస్ లోనూ చందును చాలా సందేహాలతో ఇబ్బంది పెట్టినట్లు..ఆమెని ఒప్పించడం చిన్న విషయం కాదని అన్నాడు. మరి కథల విషయంలో ఆచితూచి అడుగేస్తుంది కాబట్టే ఆమెకి అంతటి క్రేజ్ అంటూ సోషల్ మీడియాలో మరో వైపు ఈ బ్యూటీ క్వీన్ గురించి మాట్లాడుకుంటున్నారు.






# “కాఫీ విత్ ఏ కిల్లర్”

ఆర్ పి పట్నాయక్ కథ రచనా దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సతీష్ నిర్మాతగా ఆహా ఓటిటిలో నేటి నుండి ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్న చిత్రం “కాఫీ విత్ ఏ కిల్లర్”. టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రం క్రైమ్ జోనర్ లా అనిపిస్తుంది. అనుష్ గోరక్ ఈ చిత్రానికి డిఓపి, ఎడిటర్, డిఐ గా వ్యవహరించగా తిరుమల డైలాగులు రాశారు.

నేటి నుండి ఆహాలో స్క్రీన్ స్ట్రీమ్ కానున్న సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా స్పందించారు. ఈ సందర్భంగా నటుడు అంబటి శ్రీను మాట్లాడుతూ... “అందరికీ నమస్కారం. ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉండబోతుంది. మంచి కాఫీ తాగే ఫీల్ కలిగిస్తుంది. ఈ చిత్రంలో నాకు మంచి పాత్రను ఇచ్చిన ఆర్ పి పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం. నేను ఆయన పాటలకు వీరాభిమానిని. ఆర్ పి పట్నాయక్ గారి అభిమానులు ఆయన నుండి ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రావాలని కోరుకుంటున్నారు.

అలాగే ఈ చిత్రం నిర్మాత సతీష్ గారికి, గౌతం పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులు ఎవరికీ కూడా ఈ చిత్ర కథ ఏంటి అనేది తెలీదు. కాబట్టి చిత్రాన్ని అందరూ తప్పకుండా ఆహ్వానం చూసి ఎంజాయ్ చేయండి” అన్నారు.



# “ఆర్టిస్ట్” నుంచి సాంగ్

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా “ఆర్టిస్ట్”. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు.

రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. “ఆర్టిస్ట్” మూవీ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ‘చూస్తు చూస్తు..’ పాటను విడుదల చేశారు.’చూస్తు చూస్తు..’ పాటను మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా.. రాంబాబు గోసాల క్యాచీ లిరిక్స్ అందించారు. కపిల్ కపిలన్ ఆకట్టుకునేలా పాడారు.

చూస్తు చూస్తు పాట ఎలా ఉందో చూస్తే...’చూస్తు చూస్తు చూస్తు నిన్నే చూస్తుండిపోయా, చూస్తు చూస్తు నేనే నీవై పోయా, చూస్తు చూస్తు నువ్వే చేశావే మాయ...చూస్తు గుండెల్లోనే దాచా చెలియా..’ అంటూ హీరో హీరోయిన్స్ మధ్య సాగే అందమైన ఈ పాటను హోలీ పండుగ నేపథ్యంలో కలర్ ఫుల్ గా పిక్చరైజ్ చేశారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144